# నేటిధాత్రి ® TELUGU DAILY

వసంతాల అక్షరోద్యమం


20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్



Saturday 1-6-2024 Pages : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | Vol: 20 Issue: 46 Rs 6.00





# Boarder May Disappear With Conjuring Real eastate




Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888


- •'West' completed now comes to 'east'
- •'East' growth is essential to control Telangana in future
- •This is the secret behind 'real estate' business
- •Now 'west' has lost its glory
- •Andhra real estate want to expand in East
- •Till now concentrated on West
- • Master plan behind the creation of 'real' boom at East
- •Expansion of 'East' lessens the distance from Andhra boarders
- •Those who purchase property in 'West' may face loss in future
- •Andhra 'real estate' people wants to rise business at 'East'
- •Profit margins may be less now, but gives more benefit in future
- •No loss for business but great gain in future
- •Main aim is to reduce the distance between two states
- •Rising 'east' is the base to make the dreams to become reality

HYDERBAD,NETIDHATHRI: We have to accept the thinking and planning power of Andhra people because they always plan a road map essential after six generations! This type of thinking may not possible for others. After long observation, when Andhra people asked for Chennai, immediately Tamil people drove them away from their state. Now they are preparing long term plans to grab Telangana Capital City Hyderabad. For this purpose they have chosen the way of 'real estate'. The people of Telangana must know the hypocrisy of Andhra people behind the mask of development. For this purpose now they brought the idea of development of 'East City'. Till now they have plundered the west part of Hyderabad and now nothing is left for them to continue their exploitation. The only industry that has been flourishing in the Western part of Hyderabad is IT industry. Most of all other industries either lost their glory or shifted to other places. In this back ground Andhra people wants to develop East city through which they want to reduce the distance between Vijayawada-Hyderabad. At first they began to settle at Dilshuknagar, L.B.Nagar and Kottapeta regions. When they found that there were no possibilities for growth when the development remains in West side of the city. Especially then government allocated lands for cine industry lay in west side and all other important growth centres had been concentrated in west side only. Then the Andhra people started their efforts to shift towards west where the livelihoods are being concentrated. At the same time Andhra people doesn't want to intermingle with Telangana people and had the strong intention to control Telangana. Shifting to west benefited them in two ways. One is they kept distance themselves to Telangana people. Second one is they gradually began to control on Hyderabad. With these two reasons they stopped their settlements at LB Nagar and spread from Kukatpalli to Patancheru. At this juncture Telangana movement began to rise. Fortunate for them the impact of this agitation was very less in Nalgonda and Khammad districts. In this mean time Andhra people continue to spread in Banzarahills, Manikonda, Jublihills and Shadnagar areas. Even their concentration becoming more and more, they maintained their distance with Telangana society. The cultural distance between Andhra and Telangana made them to feel some deficit which they strongly wanted to overcome. Now they got the chance to show their strength and power in the name of east city.

In reality when the Andhra people began to settle in Kukatpally, nobody expected the rise of Telangana movement once again. There were no indications of such agitation to takes place. In Telangana regions Telugu Desam party became very strong by spreading in grassroots level. Chandrababu Naidu took all steps to erase the identity of Telangana. Congress party continued to be totally under the domination of Rayalaseema leaders. In such circumstances nobody can expect the raise of Separate State movement. Even if rise, it will continue for decades together but separate state never possible, this was the thinking of all sections of people at that time. There was another reason for Andhra people to turn towards West. That is 'Fluoride problem'. In the east of Hyderabad there prevailed this fluoride problem in water. This also made them to shift westwards. Now there is no fluoride problem prevail in entire Hyderabad. Everywhere plenty of water is available for people. Really speaking not only Hyderabad in entire Telangana there is no water problem. In Andhra Pradesh now Prakasam district areas facing fluoride problem. All these changed circumstances 'east city' came in forefront to raise the issue of 'united Andhra Pradesh' by another generation. There prevail strong rumours that Telugudesam regain power in Andhra Pradesh created confidence among Real Estate business people once again to raise their domination. Now they are in confidence on regaining the past real estate glory. Even the leaders of Nalgonda are also looking towards Andhra Pradesh. Once they thought if Amaravathi gets developed, the expansion of this capital city may cause to unite Vijayawada and Guntur there by making it a well established city. Unfortunately now the situation turned topsy-turvy and there is no chance at all for the growth of Amaravathi. After advent of Jagan, he looked towards Visakhapatnam and never shown interest on Amaravathi. Now to reach from Tirupathi to Visakhapatnam also become very difficult. If Chandrababu regain power, he will again focus on Amaravathi. At the same time no Andhra leader expected such a development of Hyderabad. They also tried to show Telangana as failed state but it was not possible for them. Amaravathi had not shown any development as what they expected. Now they have changed their way of thinking and wanting to expand Vijayawada up to Kodada which makes the distance between Vijayawada-Hyderabad less. From Hyderabad side if in the name of east city the expansion of Hyderabad continues this also lessens the distance between the two cities.

Present Chief Minister Revanth Reddy wants to show his mark of rule in the state. He wanted to collect 50000 acres of land in eastern part of Hyderabad, which will be developed as separate city. He made this intension clear during his election campaign. So under his rule along with new city, new administrative centres may also be created. In future if east city developed on fast track, State Assembly building may be built here itself. There is possibility of shifting the secretariat to east city where a new building may be constructed. In this juncture we must recollect what happened in Tamil Nadu. Jayalalitha transformed the secretariat into hospital that constructed by Karunanithi. Like that the new secretariat building may be transformed into NIMS hospital that may be treated as alternative to NIMS that present at Panjagutta. By developing east city within a decade a new city may be developed. Then it will become very easy to raise the feelings of 'united Andhra Pradesh'. These are the behind the screen indications coming out from the mask of real estate. Sniffing this, the scholars belong to Telangana region began to caution the people against such evil plans. Andhra leaders came to strong opinion that it is not possible to raise united Andhra Pradesh feeling in West region of Hyderabad. Palamuru which faced severe drought conditions during united rulers never support the feeling of united Andhra Pradesh. The role of Palamuru against Nizam rule and Telangana movement was great. From Suravaram Sudhakar Reddy number of leaders who played their important role in awakening Telangana people came from this district only. Palamuru remain the platform for Telangana literature and culture. In this back ground in the western side of Hyderabad it is impossible to create the feelings of united Andhra Pradesh. In the name of East City, if distance between Andhra and Telangana gets reduced some extent, in future there will be chances to bring forth the United Andhra Pradesh feelings. Again they can sing the song 'Telugu Jati manadi'. To achieve this goal, 'east city' will become a foundation stone for Andra leaders.

Scan QR to hear and read this news in our Netidhatri

నిఖార్సయిన వార్తల నిజరూపం

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

# నేటిధాత్రి®

TELUGU DAILY

శనివారం 01-06-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 53 రూ॥ 6.00



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

# దొరికితే ఏమౌద్ది!

# మా కొలువు మాకొచ్చిద్ది!!




# పట్టుబడితే పోయేదేమిలేదు..మళ్ళీ కొలువు రావడం తప్ప!

- దర్జాగా లంచాలు!
- నేరం చేస్తున్నామన్న భావన లేదు.
- పట్టుకుంటారన్న భయమే లేదు!
- పరువు పోతుందన్న ఆలోచన లేదు.
- ఎంత మంది పట్టుబడుతున్నా లంచాలు ఆగడం లేదు.
- పట్టుబడినా నష్టమేమీ లేదు!
- పదేళ్లు సంపాదించుకున్నది బోలెడు.
- మళ్ళీ కొలువు రావడం పెద్ద సమస్య కాదు.
- కక్ష్యతో ఇరికించారని చెప్పుకుంటాం.
- బైటకొచ్చి కొలువులు చేస్తున్నవారిని చూస్తున్నాం.
- పదేళ్లలలో పది తరాలకు సంపాదించుకున్నాం.
- కొలువు కొట్లాడి తెచ్చుకుంటాం.
- ఎన్నటికైనా కుర్చీలో మళ్ళీ కూర్చుంటాం.
- మీ కళ్ల ముందే దర్జా వెలగబెడతాం!
- అప్పుడు మరింత సంపాదిస్తాం.

హైదరాబాద్,నేటిధాత్రి:

తెలంగాణలో అధికారుల అవినీతికి హద్దూ బద్దూ లేకుండాపోతోంది. మరీ అన్యాయానికి తెగబడుతున్నారు. మేం లేకపోతే వ్యవస్థే లేదు. దాని మనుగడే లేదు. ప్రజలకు సేవలే అందవు. సమాజం ఆగమౌతుందన్న ధోరణి అధికారుల్లో పెరిగిపోతోంది. మమ్మల్ని అడేవారుండొద్దు. అడ్డు చెప్పేవారుండొద్దు. మేం ఎవరికీ సమాధానం చెప్పం. మమల్ని ప్రశ్నించే హక్కు ఎవరికీ లేదన్న అహం బాగా పెరిగిపోయింది. కారణం తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగుల పాత్రను మరీ పెద్దది చేసి చూపించడమే ఇందుకు కారణం. తెలంగాణ ఉద్యమంలో సగటు తెలంగాణ వాది ఎలాంటి లాభాపేక్ష లేకుండా పాలుపంచుకున్నాడు. తాను సర్వం కోల్పోయినా సరే తెలంగాణ ఆత్మాభిమానం కోసం పనిచేశాడు. కాని ఉద్యోగులు పెన్ డౌన్ చేసినా జీతాలు అందుకున్నారు. ఉద్యమంలో పాల్గొంటూనే జీతాలు తీసుకున్నారు. విధులకు హాజరు కాకుండా తమ పెత్తనాన్ని చూపించారు. పనులు పక్కన పెట్టారు. తెలంగాణ ఉద్యమం పేరుతో తెలంగాణ ప్రజలకు సేవలందించేందుకు కూడా ముందుకు రాలేదు. కాకపోతే తెలంగాణ సమాజం వైపు నిలిచారన్న ఒకే ఒక్క కారణం వుంది. ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించారే తప్ప, రోడ్లమీదకొచ్చిన పెద్దగాచేసిందేమీ లేదు. కాని ఆనాడు కేసిఆర్ వారిని నెత్తిన పెట్టుకున్నాడు. తెలంగాణ వచ్చిన తర్వాత వారికి విపరీతంగా జీతాలు పెంచారు. ఫ్రెండ్లీ ఎంప్లాయిస్ పేరుతో వారికి విపరీతమైన స్వేచ్ఛనిచ్చాడు. అదే తెలంగాణ సమాజం పాలిట శాపమైంది. ఏ పని చేసినా ఉద్యోగులకు అనుకూలంగా, సగటు వ్యక్తికి వ్యతిరేకంగా పరిణమించింది. దాంతో అధికారులకు బలమొచ్చినట్లైంది. ప్రభుత్వం తమ పక్షాన వుందన్న భరోసా మరింత పెరిగింది. ఏంచేసినా ఆనాటి ప్రభుత్వం స్పందించకపోవడం జరిగింది. పైఆ ఉద్యోగులను నిలదీస్తే వారి విధులకు ఆటంకం కల్పించారంటూ ప్రజల మీదే అదికారులు దౌర్జన్యం చేసే స్థితికి చేరింది. ఇదంతా ప్రజలను వంచించేందుకు, దోచుకునేందుకు మార్గం ఏర్పడింది. తెలంగాణ ప్రజలు తల్లడిల్లేదాకా తెచ్చింది. పాలకుల చేతి కాని తనం వల్లనే ఇదంతా జరిగింది.

## ఎక్కడ ఉద్యోగులు కేసిఆర్‌ను నిందిస్తారో అని ఉద్యోగులను పల్లెత్తు మాట అనలేదు.

తప్పు చేస్తే సహించేది లేదని ఏనాడు హెచ్చరించలేదు. పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేయొద్దని సూచించలేదు. అవినీతికి పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరికలు జారిచేయలేదు. దాంతో తెలంగాణ వచ్చిన నాటి నుంచి ఉద్యోగులు పని చేయడం మానేశారు. పనికి ఆహార పథకం లాగా ప్రతి పనికి ఓ రేటు ఫిక్స్ చేసుకొని ప్రజలను లూటీ చేయడం మొదలు పెట్టారు. ఇంతలో ధరణి వచ్చింది. కోతికి కొబ్బరి చిప్ప దొరికినట్లు, అదికారులు మరింత ప్రజలను దోచుకునేందుకు కొత్త అవకాశం ఏర్పడింది. ఇక సంపాదనే సంపాదన. పెరిగిన జీతాలు కూడా వారి అడ్డగోలు సంపాదన కింత పల్లిబఠానీలుగా మారిపోయాయి. అసలు జీతాల గురించి ఆలోచించే స్థాయి దాటిపోయింది. అందుకే గత ప్రభుత్వంలో జీతాలు ఎప్పుడు పడినా అడిగిన నాధుడు లేదు. ఎందుకంటే వారికి జీతాలు సకాలంలో అందకపోయినా, నిత్యం జేబు నిండుతుంటే, చిల్లర ఖర్చులాంటి జీతాల గురించి ఆలోచించడమే మానేశారు. ఏ ఒక్కనాడు ప్రభుత్వం సరైన సమజానికి జీతాలు ఇవ్వడం లేదని ప్రశ్నించలేదు. ఏ అధికారికైనా రకరకాల రుణాలుంటాయి. వాటిని నెల మొదట్లోనే బ్యాంకులు వసూలు చేసుకుంటాయి. కాని ఏ ఒక్కనాడు ఏ ఒక్క ఉద్యోగి మేం బతకలేకపోతున్నామని చెప్పలేదు. మేం కట్టుకునే ఈఎంఐలకు ఇబ్బందులెదురౌతున్నాయి. వడ్డీలు చెల్లించాల్సివస్తుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించి దాఖలాలు లేవు. సమాయానికి జీతాలు ఇవ్వకపోయినా, ఎప్పుడు వేసినా ఉద్యోగులు చప్పుడు చేయకపోవడం ప్రభుత్వానికి వెసులుబాటుగా మారింది. కాని ప్రజలను అధికారులు దోచుకుతింటున్నారన్న సంగతి మర్చిపోయింది.

## ఏశాఖ చూసినా ఇదే తంతు. ముఖ్యంగా రెవిన్యూ, రిజిస్ట్రేషన్, వైద్య శాఖల్లో విపరీతమైన అవినీతి పెరిగిపోయింది.

ఒక రైతు తన భూమిని తన పేరుమీద పట్టా చేసుకోవాలన్నా,తన వారసుల మీదకు మార్చుకోవాలన్నా, ధరణిలో లోపాలు సరిదిద్దే క్రమంలో అదికారులు రైతుల నుంచి లక్షలు వసూలు చేశారు. ఒక్కో నెల లక్షలు దోచుకున్నారు. ఇది ఏ ఒక్క కార్యాలయంలోనో కాదు. తెలంగాణ వ్యాప్తంగా ఇదే పరిస్థితి. పాస్ బుక్కులు కావాలంటే తహసిల్దార్‌కు లక్షలు ముట్ట జెప్పాల్సిందే. అదేమంటే భూముల ధరలు పెరగలేదా? అని ఎదురు ప్రశ్నించడం వింతైన వితండ వాదం. రైతుల భూముల ధరలు పెరిగితే అదేదో రెవిన్యూ వ్యవస్థ పుణ్యమైనట్లు దోచుకోవడం అలవాటు చేసుకున్నారు. ఇక రిజిస్రేషన్ శాఖలో నిత్య సంతర్పణలకు లెక్కేలేదు. ప్రజల రక్తం జలగల్లా తాగుతున్నారు. ఓ వైపు ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుసుము చెల్లిస్తున్నప్పుడు అధికారులకు లంచం చెల్లించాల్సిన అవసరం లేదు. కాని లంచం ఇవ్వకుండా పనులు జరక్కపోవడం అంటే పాలకుల్లో చిత్తశుద్ధి లేకపోవడమే అవుతుంది. అసలు అధికారులు ప్రతి పనికి ఒక రేటు ఫిక్స్ చేసుకొని పని చేయడం ఏమిటి? ప్రజలు కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగడమేమిటి? అయినా సకాలంలో పనులు చేయకపోవడమేమిటి? గత పదేళ్లుగా ఒకే చోట పని చేయడమేమిటి? ఎక్కడైతే పనిచేస్తున్నారో అక్కడ ఆస్థులు కూడబెట్టుకోవడం ఏమిటి? ఇంత భహిరంగంగా అవినీతికి పాల్పడడమేమిటి? అవినీతికి కొన్ని శాఖలు కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయాయి.

## అలాంటి శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు లంచాలు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా దొరుకుతున్నారు.

అయినా దొరికిత ఏమౌద్ది అనే దాకా వచ్చిందంటే వారు ఆర్థికంగా ఎంత బలపడ్డారో అర్ధం చేసుకోవచ్చు. కొన్నిశాఖల్లో ఉన్నతాదికారులుగా పనిచేసిన ఎంతో మంది గత శాసన సభ ఎన్నికల్లోనూ పోటీ చేసేందుకు సిద్దపడ్డారు. ఎన్ని వందల కోట్లైనా ఖర్చు చేస్తామని టికెట్లు కావాలన్నారు. అలా కొంత మంది పోటీ కూడా చేశారు. అంతగా వారికి ఆస్థులు కూడడానికి వారు చేసిన వ్యాపారాలేమీ లేదు. కేవలం ప్రజలను పీడించి, సంపాదించిన సొమ్ములే తప్ప కష్టపడిన సొమ్ము ఒక్క రూపాయి వుండదు. అసలు పట్టుబడుతామన్న భయం లేదు. పరువు పోతుందన్న ధ్యాస లేదు. నేరం చేస్తున్నామన్న భావన అసలేలేదు. ప్రజల పన్నులతో జీతాలుతీసుకుంటున్నామన్న సోయి లేదు. ప్రజలకు సేవ చేసేందుకే తామున్నామన్న కృతజ్ఞత లేదు. కేవలం ప్రజలను పీడించుకుతినేందుకే వున్నామన్నకుంటున్నారో ఏమో కాని పని కోసం సామాన్యుడు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాలంటే భయపడుతున్నాడు. ఇక ముఖ్యంగా ప్రజల ఆరోగ్యాలను కాపాడాల్సిన వారు కూడా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ప్రజలకు ఆరోగ్య సౌకర్యాల కల్పన కోసం ప్రభుత్వాలు ఇచ్చే నిధులను నీళ్లలా ఖర్చు చేస్తున్నారు. దుబారా చేసి చేతులు దులుపుకుంటున్నారు. వైద్య వృత్తికే కళంకం తెస్తున్నారు. ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు చిత్తశుద్ధితో చేయాల్సిన వాళ్లు, ప్రైవేటు ఆసుపత్రులు ఏర్పాటు చేసుకొని, ప్రభుత్వ వైద్యానికి ఎగనామం పెడుతున్నారు. జీతాలు మాత్రం తీసుకుంటున్నారు. ఇతర నిధులు మింగేస్తున్నారు. మందులు పక్కదారి పట్టిస్తున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే వైద్య రంగంలో వున్నవారు చేస్తున్న అవినీతి అంతా ఇంతా కాదు. వైద్యాధికారుల అవతారమెత్తి, పాలక పెద్దల ఆశీస్సులతో ఏళ్ల తరబడి ఒకే చోటు ఉద్యోగాలు చేస్తూ, అక్కడే ప్రైవేటు ఆసుపత్రులు నిర్వహించుకుంటున్నారు. ప్రజా ధనం రెండు రకాలుగా లూటీ చేస్తున్నారు. పట్టుబడినా ఏమౌతుందన్న ధీమానే వారిలో కనిపిస్తోంది. అందుకే ఎంత మంది ఇటీవల పట్టుబడుతున్నా, అవినీతి లంచావతారుల ఆగడాలు ఆగడం లేదు. లంచాలు తీసుకోవడం మానడం లేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంచి అవకాశం. తెలంగాణలో అవినీతి రహిత పాలన అందిస్తే చరిత్రలో నిలిచిపోతారు. భవిష్యత్తు తరాల చేత కీర్తింపబడతారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

నిష్పక్షపాత వార్తల నిజరూపం
# నేటిధాత్రి
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

శనివారం 01-06-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 53 రూ॥ 6.00



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్




## విశ్రాంత ఆర్చ్ బిషప్ తుమ్మబాల పార్థివ దేహానికి సీఎం రేవంత్ నివాళి

హైదరాబాద్,నేటిధాత్రి:
సికింద్రాబాద్ సెయింట్ మేరీ స్కూల్‌లో విశ్రాంత ఆర్చ్ బిషప్ తుమ్మబాల పార్థివ దేహానికి సీఎం రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. సమాజ నిర్మాణంలో తుమ్మబాల ఎనలేని సేవలు అందించారని చెప్పారు. ప్రజలకు శాంతి, మతసామరస్యం, విద్యను అందించారని తెలిపారు. వ్యక్తిగతంగా ఆయన తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు.
2019 ఎంపీ ఎన్నికల్లో, 2023 శాసనసభ ఎన్నికల్లో తమను మంచి మనసుతో ఆశీర్వదించారని చెప్పారు. వారి ఆశీర్వాదంతో రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిందన్నారు. ఆయన మరణం వారి అభిమానులకు తీరని దుఃఖాన్ని మిగిల్చిందని చెప్పారు. వారి సేవలను కొనియాడుతూ.. వారి సందేశ స్ఫూర్తితో ముందుకుసాగాలని తెలిపారు.

# తెలంగాణ బిడ్డలను చంపిన బలిదేవత ఎవరు..?

## తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్





హైదరాబాద్,నేటిధాత్రి:
కాంగ్రెస్ పార్టీపైన, గత కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో తెలంగాణ సమాజానికి జరిగిన ద్రోహాలపైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎక్స్ వేదికగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన దారుణాలను ప్రశ్నించారు. తెలంగాణలో వేలమంది ఎవరివల్ల అమరులయ్యారు..? అమరువీరుల స్థూపం ఎవరివల్ల నిర్మించాల్సి వచ్చింది..? అంటూ ప్రశ్నల పరంపరను మొదలుపెట్టారు.
హైదరాబాద్ రాష్ట్రాన్ని వేరుగానే ఉంచాలని, ఆంధ్రాతో కలుపవద్దని పోరాడిన విద్యార్థులపై సిటీ కాలేజీ దగ్గర కాల్పులు జరిపింది ఎవరు..? 1969-71 తొలిదశ ఉద్యమంలో 370 మంది తెలంగాణ బిడ్డలను కాల్చి చంపింది ఎవరు..? 1971 పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ సీట్లలో తెలంగాణ ప్రజాసమితి (%ూూ%) పార్టీని గెలిపిస్తే.. ఆ పార్టీని మాయం చేసింది ఎవరు..? అని కేటీఆర్ ప్రశ్నించారు.
ఈ విధంగా కాంగ్రెస్ ద్రోహాలను ఒక్కొక్కటిగా ప్రశ్నల రూపంలో ప్రస్తావిస్తూ.. ఆ ప్రశ్నలకు 'కాంగ్రెస్ పార్టీ' అనే సమాధానాలను ఇస్తూ పోయారు. చివరగా 'రేవంత్‌రెడ్డి చెప్పినట్టుగా వేలాది మంది తెలంగాణ బిడ్డలను చంపిన బలిదేవత ఎవరు..?' అనే ప్రశ్నను సంధించారు. ఈ ప్రశ్నకు మాత్రం 'కాంగ్రెస్ పార్టీ' అనే సమాధానం ఇవ్వకుండా ఖాళీగా వదిలేశారు. ఎవరు అనేది నెటిజన్‌లే చెప్పాలి అన్నట్టుగా డ్యాష్ పెట్టి వదిలేశారు. ఆ పోస్టుకు అమరవీరుల స్థూపం ఫొటోను జతచేశారు.



## తెలంగాణ తేజం పాట ఆవిష్కరణ

- జబర్దస్త్ ఫేమ్ రాకింగ్ రాకేశ్ కేసీఆర్ చిత్రం
- పాటను ఆవిష్కరించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

10 లో



## ఆస్పత్రులను నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్

- క్యాంటీన్ బిల్లులు 20 కోట్ల వరకు చెల్లించాలి
- మాజీమంత్రి హరీష్ రావు డిమాండ్

10 లో



## చరిత్ర ఆనవాళ్లను తుడిచివేయాలనేది మంచిది కాదు

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రాజముద్ర నుండి కాకతీయ కళాతోరణాన్ని తొలగించడం చాలా బాధాకరం:ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మం,నేటిధాత్రి:
ఇప్పటికే మన చరిత్ర మరుగున పడుతుంది అనే దానిని ఇంకా కనుమరుగు చేయాలి అనుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సరికాదు.. గత 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో తెలంగాణ ఖ్యాతిని ఖండంతరాలు దాటించారు.. ఇలాంటి చరిత్ర ఆనవాలను తుడిచివేయాలనేది మంచిది కాదని కాకతీయులు అనుసరించిన పాలన విధానం గొలుసుకట్టు చెరువులు , ప్రతి గ్రామంలో దేవాలయాలు నిర్మించడం , వారు గ్రామాలలో అభివృద్ధి చేసి వ్యవసాయ విధానం పైనా వారు అందించిన సుపరిపాలన ఆదర్శనీయయని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

10 లో

### రాష్ట్ర చిహ్నం జోలికి పోకుండా..

## అభివృద్ధిపై దృష్టి పెట్టాలి..

### రేవంత్‌రెడ్డికి సీపీఐ నారాయణ సూచన



హైదరబాద్,నేటిధాత్రి:
జయ జయహే తెలంగాణను రాష్ట్ర గీతంగా రూపొందించడం అభినందనీయమని సీపీఐ జాతీయ కార్యదర్శి

10 లో

## అభివృద్ధే మా సమాధానం



- దశాబ్ది ఉత్సవాల్లో అభివృద్ధిని గమనించండి
- విమర్శలు చేసే వాళ్లు ఇతర రాష్ట్రాల్లో అభివృద్ధి చూపాలి
- కాంగ్రెస్, బీజేపీల తీరుపై మండిపడ్డ వేముల

నిజామాబాద్,నేటిధాత్రి:
నిజామాబాద్ లాంటి పట్టణంలో ఐటి సెంటర్‌తో పాటు, పరిశ్రమలకు అవకాశం ఏర్పడింది కేవలం బిఆర్ఎస్

10 లో

## ఫోన్ ట్యాపింగ్‌పై సిబిఐ విచారణ




- తోలం కేసీఆర్ అవినీతి, అక్రమాలపై చర్యలు
- ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో బీజేపీ డిమాండ్

10 లో



## సర్వాంగ సుందరంగా ట్యాంక్‌బండ్

దశాబ్ది ఉత్సవాల కోసం మెరుగులు

10 లో



## దానాపూర్‌లో ఉద్రికత్త

### అటవీశాఖ అధికారులను అడ్డుకున్న పోడు రైతులు..

కుమ్రంభీం ఆసిఫాబాద్ ,నేటిధాత్రి:
కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ మండలం దానాపూర్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అటవీశాఖ

10 లో

# ఏసిబి వలలో లంచావతారులు

- నలుగురు నీటిపారుదలవాఖ అధికారుల అరెస్ట్
- ఓ అధికారం కోసం రాత్రంతా గాలించి పట్టివేత

హైదరాబాద్,నేటిధాత్రి:
నీటిపారుదల శాఖలో నలుగురు అధికారులు అవినీతి నిరోధక శాఖకు పట్టుబడ్డారు. ఓ దస్త్రం ఆమోదానికి సంబంధించి రంగారెడ్డి జిల్లా ఎస్ఈ కార్యాలయంలో రూ.లక్ష లంచం తీసుకుంటుండగా రంగారెడ్డి జిల్లా ఈఈ భన్సీలాల్, ఏఈలు కార్తీక్, నిఖేశ్‌లను అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇదే సమయంలో లంచం డిమాండ్‌కు సంబంధించి కీలక అధికారి ఒకరు త్రుటిలో తప్పించు కోవడంతో అర్ధరాత్రి వరకు హైడ్రామా కొనసాగింది. ఆయన్ని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించిన అధికారులు పొద్దు పోయే వరకు సోదాలు కొనసాగించారు. సుమారు 4 గంటలు శ్రమించి నాలుగో వ్యక్తిని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. నలుగురిని అదుపులోకి తీసుకుని నాంపల్లి ఏసీబీ కార్యాలయానికి తరలించారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం... నీటిపారుదల శాఖ రంగారెడ్డి జిల్లా ఎస్ఈ



కార్యాలయం అధికారుల్ని ఓ దస్త్రం ఆమోదం కోసం ఓ వ్యక్తి ఆశ్రయించారు. ఇక్కడే ఈఈగా పనిచేస్తున్న భన్సీలాల్,

10 లో



## ప్రజలకు 200 కోట్ల కుచ్చుటోపీ

- కో ఆపరేటివ్ బ్యాంక్ జీఎం నిమ్మగడ్డ వాణిబాల అరెస్ట్
- భర్త నేతాజీ, కుమారుడు శ్రీహర్ష కూడా అరెస్ట్

హైదరాబాద్,నేటిధాత్రి:
డిపాజిట్ల పేరుతో రూ.200 కోట్లకు కుచ్చుటోపీ పెట్టిన కేసులో ప్రధాన నిందితురాలు తెలంగాణ స్టేట్ కో

10 లో




# సంరక్ష హాస్పిటల్ ఎదుట మృతదేహంతో ధర్నా

- నిర్లక్ష్యానికి నిలువుటద్దం సంరక్ష హాస్పిటల్ అని ఇటీవలే కథనం ప్రచురించిన "నేటిధాత్రి" పత్రిక
- హాస్పిటల్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా నేడు నిండు ప్రాణం బలి అయినట్లు బంధువుల నిరసన
- ప్రాణాలు కాపాడాల్సిన డాక్టర్లే ప్రాణాలు తీశారు అంటూ బంధువుల ఆరోపణ

మిగతా 5లో

## గ్రూప్-1 ప్రిలిమ్స్ వాయిదా వేయాలి

### ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



## రుణ మాఫీ పేరుతో మోసం

ఆదిలాబాద్,నేటిధాత్రి:
రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను రుణమాఫీ పేరుతో మరోసారి మోసం చేసిందని ఆదిలాబాద్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే పాయలశంకర్ విమ ర్శించారు. రాష్ట్రంలో అధికా రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభు త్వం ఉద్యోగాలు ఇవ్వక పోగా నిరుద్యోగు లకు భృతి ఇవ్వలేదన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కట్టించలేదన్నారు. ఫసల్‌బీ మా కింద డబ్బులు రాకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేసిం దన్నారు. అలాగే ఇచ్చిన ఆరు గ్యా రెంటీల అమల్లో చిత్తశుద్ధి లేదన్నారు.

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
01-06-2024 శనివారం

# ఆయా తేదీల్లో రైలు సర్వీసులు రద్దు




**డెస్క్, నేటిధాత్రి :** సిద్దిపేట-సికింద్రాబాద్ మార్గంలో జూన్ 1, 2, 5, 6, 8, 9 తేదీల్లో రైలు సేవలను నిలిపివేసినట్లు రైల్వే అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనుల కారణంగా రైలు సర్వీసులను రద్దు చేసినట్టు రైల్వే అధికారులు తెలిపారు. రైలు సర్వీసులు రద్దు చేసిన విషయాన్ని ప్రయాణికులు గమనించి సహకరించాలని రైల్వే అధికారులు కోరారు.



# బస్ షెల్టర్ నిర్మించండి

**నేటిధాత్రి, వరంగల్ తూర్పు :** వరంగల్ పోచంమైదాన్ సెంటర్ రత్న హోటల్ పక్కన ప్రధాన రహదారి పైన ఉన్న బస్ షెల్టర్ ను గత ఏడాది క్రితం రోడ్డు వెడల్పులో భాగంగా కూల్చి వేసిన అధికారులు. నూతన బస్ షెల్టర్ కొరకు ఇనుప స్థంబాలు పాతి షెల్టర్ నిర్మించడం మర్చిపోయారు అనేది స్థానికుల వాదన. అసలు కారణమేమిటో తెలియదు గానీ వెనుక ఉన్న వ్యాపార సంస్థలకు బస్ షెల్టర్ అడ్డు వస్తుంది అనే సాకుతో వ్యాపారులు తమ పొలిటికల్ పవర్ ద్వారా షెల్టర్ నిర్మాణం మధ్యలోనే ఆపినట్లు తెలుస్తుంది. "బస్ షెల్టర్ లేని పోచంమైదాన్" అంటూ గతంలోనే నేటిధాత్రి పత్రికా కథనం ప్రచురణ చేసిన విషయం తెలిసిందే. వెంటనే స్పందించిన అధికారులు, ఇనుప స్తంభాలు పాతి, పైకప్పు వేయడం మర్చిపోయారా? లేక వ్యాపార సంస్థల ఇబ్బంది వల్ల ఆపారా అనేది ప్రశ్న? షెల్టర్ లేకపోవడంతో అవస్థలు పడుతున్న ప్రయాణికులు. ఉన్న షెల్టర్ రోడ్డు వెడల్పులో భాగంగా గతంలో కూల్చి వేసిన అధికారులు. గత ఏడాది నుండి కొత్త బస్ షెల్టర్ నిర్మాణం చేపట్టని అధికారులు. అధికారులు ఇప్పటికైనా స్పందించి బస్ షెల్టర్ నిర్మించాలని సామాన్య ప్రజల కోరిక. ఈ విషయమై కొందరు స్థానిక కాంగ్రెస్ నేతలు మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

- నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిన "పోచంమైదాన్ బస్ షెల్టర్"
- అవస్థలు పడుతున్న ప్రయాణికులు
- అసంపూర్తిగా మిగిలిన పోచంమైదాన్ బస్ షెల్టర్ నిర్మాణం
- అధికారుల అలసత్వమా? నాయకుల జోక్యమా?
- మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లిన కాంగ్రెస్ నేతలు?

# తెలంగాణ ఆవిర్భావ సంబరాలతో పాటు సమస్యల పరిష్కారం కై సమరానికి సిద్ధం కావాలి

మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు



**కారేపల్లి, నేటిధాత్రి :** దశాబ్దాల పోరాటం వందలాదిమంది త్యాగాలతో ఆవిర్భవించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమరవీరులకు నివాళి కార్యక్రమంలో పాల్గొంటూనే ప్రజల దైనందిన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలపై సమరానికి తెలంగాణ ప్రజలు సిద్ధం కావాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు స్థానిక కారేపల్లి మండల కేంద్రంలో జరిగిన కారేపల్లి కామేపల్లి సంయుక్త మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ దశాబ్దం కాలం పాటు తెలంగాణను పరిపాలించిన కేసీఆర్ తెలంగాణ ప్రజల మౌలిక సమస్యల పరిష్కారం చూపటంలో విఫలం చెందారని అందువల్లే గడిచిన ఎన్నికల్లో కెసిఆర్‌ను ప్రజలు బుద్ధి చెప్పారు అలానే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు తో కాలం గడపకుండా ఇచ్చిన ఆరు హామీలను అమలకు పూనుకోవాలని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లాకి సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు తాగునీరు అందించేందుకు కృషి చేయాలని బయ్యారం ఉక్కు పరిశ్రమ నెలకొల్పి యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశం కల్పించాలని అలానే ఆంధ్రలో కలిసిన ఆదు పంచాయతీలు తెలంగాణకు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేయాలని ఆయన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో రైతన్న కు కావలసిన అన్ని రకాల సౌకర్యాలని అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం అధికారులు ప్రయత్నించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ మండల కార్యదర్శిలు గుమ్మడి సందీప్ ఎన్వి రాకేష్ డివిజన్ నాయకులు గుగులోత్ తేజ నాయక్ మండల నాయకులు భాస్కర్ సత్తిరెడ్డి సక్రు బాలు అనసూర్య సరోజినీ రంగ్య రాజు పాల్గొన్నారు.

# స్వేరోస్ నాయకుల్లారా ఖబర్ధార్!

- ఒళ్ళు,నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి
- ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం
- పేదలకు,నిరుద్యోగులకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్



**వర్ధన్నపేట, నేటిధాత్రి :** ఒళ్ళు,నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని వర్ధన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైస సురేష్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం వర్ధన్నపేట పట్టణంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్ మాట్లాడుతూ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుపై స్వేరోస్ స్టూడెంట్ యూనియన్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుని విమర్శించే స్థాయి స్వేరోస్ నాయకులకు లేదన్నారు. స్వేరోస్ పేరుతో రాజకీయాలు చేయడం కాకుండా బహుజన నినాదంతో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజను లను మోసం చేసి,బహుజనుల ఆత్మ గౌరవాన్ని దొరల దగ్గర తాకట్టు పెట్టారని ఆరోపించారు. కేఆర్ నాగరాజు ఎంతో మంది పేద,మధ్య తరగతి కుటుంబాల పిల్లల చదువుల కొరకు ఎంతో కృషి చేస్తూ,కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి ఉద్యోగాలు పొందేలా నిరుద్యోగు లకు అండగా వుంటున్నారని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐత ప్రవీణ్ కుమార్,బెజ్జం పాపారావు, ఐత యాకాంతం,సిలువేరు శ్రీధర్ యాదవ్,ఐత సుధాకర్,మహ్మద్ సోహెల్,కొండేటి సుధాకర్, రామగిరి వంశీ,తదితరులు పాల్గొన్నారు.

# విత్తన డీలర్ల షాపును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**నేటిధాత్రి, యాదాద్రి చౌటుప్పల్ :** మండల కేంద్రంలో విత్తన డీలర్ల షాప్‌ను కలెక్టర్ జిల్లా శ్రీ హనుమంతు జె దంగే %×ూూ% తనిఖీ చేయడం జరిగినది. విత్తన షాప్ కు సంబంధించిన లైసెన్స్ యొక్క గడువు కాలము స్టాక్ బోర్డ్ వివరాలు మరియు విత్తనాల పంపిణీ చేసిన కంపెనీల యొక్క పత్రాలను మరియు ఇన్వాయిస్ బిల్లును పరిశీలించారు. పత్తి విత్తన ప్యాకెట్ల మీద ఉన్న లేబుల్లను పరిశీలించి సంబంధించిన వివరాలను డీలర్లను అడిగి అ? రైతు విత్తనం కొన్న తర్వాత ఇచ్చే రసీదును పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు అది కృత విత్తన డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని విత్తనాలు కొన్న తర్వాత తప్పనిసరిగా రైతు సంతకంతో కూడిన రసీదును తీసుకోవాలని ఖాళీ విత్తన ప్యాకెట్లు కూడా సీజన్ అయ్యేంతవరకు భద్రపరుచుకోవాలని తెలియజేశారు. జిల్లావ్యాప్తంగా వ్యవసాయ శాఖ తరపున నాలుగు స్క్వాడ్ టీంలు ఏర్పాటు చేశామని తనిఖీ బృందాలకు పత్తి విత్తన షాపును పరిశీలించే రిపోర్టర్ అందజేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని తెలియజేశారు. అలాగే జై కేశారం గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మూడు రోజులలో కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని మొత్తం తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీమతి %ఖ% అనురాధ మాట్లాడుతూ జిల్లాలో పత్తి విత్తనాలు మరియు ఎరువులు అందుబాటులో ఉన్నాయని కృత్రిమ కొరత సృష్టించే వారిపై పిడి యాక్ట్ పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ కలెక్టర్ జిల్లా వెంట జిల్లా వ్యవసాయ అధికారి, డివిజన్ వ్యవసాయ అధికారి బి దేవ్ సింగ్, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, %ూజుూ%లు మరియు విత్తన డీలర్ దాచేపల్లి శ్రీనివాస్, %వీ=×%రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండలంలోని కొత్తగట్టు సింగారం, తహరాపూర్ గ్రామాల్లో మరమ్మతుల కారణంగా ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రాజ్ కుమార్ తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# హెడ్ కానిస్టేబుల్ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఎస్పీ



**డెస్క్, నేటిధాత్రి :** మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వహించే బత్తిని మనోహర్ అనే హెడ్ కానిస్టేబుల్ ఉదయం ఆత్మహత్య చేసుకొని మరణించారు. మనోహర్ పార్థివ దేహానికి ప్రభుత్వఆసుపత్రిలో పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్... మరణించిన వ్యక్తి చివరి కార్యానికి పోలీస్ వెల్ఫేర్ తరపున ఫ్యూనరల్ చార్జెస్ కింద 20 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.

# జూన్ 2న జయ జయహే తెలంగాణ గీతాం ఆవిష్కరణ



**వనపర్తి నేటిదాత్రి :** తెలంగాణ ప్రత్యేకరాష్ట్రం సాధన ఉద్యమంలో సమయంలో ,జయ జయహే తెలంగాణ జనని జయకేతనం పాట జనాల్లోకి ఎంతో బలంగా వెళ్ళిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని రాష్ట్ర తెలంగాణ మలిదశ ఉద్యమకారులు, కాంగ్రెస్ నాయకులు వాల్మీకి నేత మండ్ల దేవన్న నాయుడు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జయ జయహే తెలంగాణ జనని జయకేతనం పాటను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి వర్గం రాష్ట్ర గీతంగా ఆమోదించింది అని మలిదశ ఉద్యమకారుల తరపున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మంత్రి వర్గానికి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. డిసెంబర్ 9 న 2009 తర్వాత జయ జయహే తెలంగాణ పాట కోట్లాది మందికి చేరువైంది తెలంగాణ రాష్ట్రం సిందించిన తర్వాత ఈ పాటను రాష్ట్ర గీతంగా ప్రకటిస్తామని గత తెలంగాణ రాష్ట్ర సాధించాక టిఆర్ఎస్ పార్టీ రాజకీయ పార్టీగా మారి తెలంగాణ ద్రోహులకు అండగా మారి ఉద్యమకారులను పట్టించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది ఉద్యమకారుల జీవితాలు రోడ్డున పడ్డాయని మండ్ల దేవన్న నాయుడు అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం పాటను రాష్ట్ర గీతంగా ప్రకటించిందని అన్నారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్ర నాయకురాలు తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి శ్రమతి సోనియా గాంధీ చేతుల మీదుగా తెలంగాణ గీతాన్ని విడుదల చేస్తుందని తెలిపారు తెలంజూన్ 2 న జయ జయహే తెలంగాణ పాట సరికొత్తగా రాష్ట్ర ప్రజలకు వినిపించనున్నది అని ఉద్యమకారులకు. విలేకరులకు మేధావులకు. కళాకారులకు. రాజకీయ నాయకులకు సన్మాన కార్యక్రమ ము ఏర్పాటు చే సి నందుకు హర్షం వ్యక్తం చేశారు.

# పోలీస్ అధికారులకు కొత్త చట్టాలపై అవగాహన



**జైపూర్, నేటిధాత్రి:** రామగుండం పోలీస్ కమిషనరేట్ జైపూర్ సబ్ డివిజన్ పరిధి పోలీస్ అధికారులకు కొత్త చట్టాలపై ఎసిపి వెంకటేశ్వర్లు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. నాలుగు రోజులపాటు కొనసాగే కొత్త చట్టాల అవగాహన కార్యక్రమాన్ని జైపూర్ ఎస్ టి పి పి గెస్ట్ హౌస్‌లో సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో ఆయన సమావేశమై శుక్రవారం రోజున ప్రారంభించారు. భారతీయ న్యాయ సమీకృత,భారతీయ నాగరిక్ సురక్ష సన్నిహిత,భారతీయ సాక్ష్యం, ఆధునిక కొత్త చట్టాల అమలు తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్, శ్రీరాంపూర్ సిఐ మోహన్, జైపూర్ ఎస్సై నాగరాజు, ఎస్సై సంతోష్, సబ్ డివిజన్ పరిధి పోలీస్ అధికారులు, హెడ్ కానిస్టేబుల్స్ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బలమైన విప్లవ ప్రజా ఉద్యమ నిర్మాణంతోనే పేదల రాజ్యం సాధ్యం

- సీపీఐ (యం.యల్) మాస్ లైన్.
- విజయవంతమై,విప్లవోత్తేజాన్ని నింపిన విప్లవ రాజకీయ శిక్షణా తరగతులు.



**వరంగల్ జిల్లా, నేటిధాత్రి :** గురువారం నర్సంపేట, మహేశ్వరం గ్రామంలోని అమరవీరుల ప్రాంగణంలో సిపిఐ(యంయల్) మాస్ లైన్ వరంగల్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు విజయ వంతంగా జరిగి విప్లవోత్తేజాన్ని నింపాయి.

జిల్లా కార్యదర్శి చిర్ర సూరి అధ్యక్షతన జరిగిన ఈ విప్లవ రాజకీయ శిక్షణ



తరగతుల్లో సీపీఐ (యం.యఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్స్ రాయల చంద్రశేఖర్, గడ్డం సదానందం,పాయం చిన్న చంద్రన్నలు ముఖ్య అతిథిలుగా హాజరై విప్లవ ప్రజా ఉద్యమాల బలోపేతంతోనే పేదల రాజ్యం సాధ్యమవుతుంది. అని పిలుపు నిచ్చారు.

గడిచిన 50 ఏళ్లుగా పేదల రాజ్య స్థాపన కోసం అనేక రకాల పోరాటాలు జరిగాయని, నేటికి జరుగుతూనే ఉన్నాయని, గాందీల రాజ్యంగడిచి, గాడ్సేల రాజ్యాలు వచ్చాయని. కానీ కమ్యూనిస్ట్ పార్టీలు ఎన్నికల్లో పాల్గన్నప్పటికీ రాజ్యాధికారం సాదించేందుకు ఇంకా పేదల రాజ్యం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

దేశంలో పేదల రాజ్యం తెచ్చేందుకై విప్లవ కమ్యూనిస్ట్ పార్టీల నాయకత్వంలో గత 50 ఏళ్లుగా అడవిబాట పట్టిన ఉద్యమా లు, పోరాటలను కూడా చూసామన్నారు.

గత అనుభవాలను సమీక్షించుకొని విప్లవ శక్తులు విడివిడిగా ఉంటే ప్రయోజనం లేదని, దేశవ్యాప్తంగా ఉన్న విప్లవకారులందరిని ఐక్యంచేయాలనే సంకల్పంతో ఈ ఏడాది మార్చి మొదటి వారంలో సిపిఐ (యం.యల్) ప్రజాపంథా, సిపిఐ(యం.యల్) రెవల్యూషనరీ ఇనిషియేటివ్, పిసిసి సిపిఐ(యం.యల్) మూడు విప్లవ పార్టీలు ఒక్కటయ్యి ఖమ్మంలో వేలాది మందితో బారీ సభను నిర్వహించి సీపీఐ(యం.యల్) మాస్ లైన్ అఖిల భారత విప్లవ పార్టీగా ఏర్పడ్డామని తెలుపుతూ పార్టీ పంథా,కార్యక్రమం,నిబందనావళి లను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కంపెనీల వారు తయారు చేసిన వస్తువులకు వారే ధర నిర్ణయించుకుటారు. కానీ దేశాని కి తిండిపెట్టే రైతాంగం మాత్రం తాము పండించిన పంటలకు ధర నిర్ణయించుకునే పరిస్థితి లేక గిట్టుబాటు ధర, పెట్టిన పెట్టుబడి కూడా రాక అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు, గిట్టుబాటు ధర కోసం ఢిల్లీలో చేసిన రైతుల ఆందోళన మోడీ మెడలు వంచి, అందరికి స్పూర్తి దాయక మయ్యిందన్నారు. పేద ప్రజలంతా ఐక్యమై అధికారంలోకి వచ్చిన రష్యా, చైనాదేశాల విప్లవానుభవాలను వివరించారు. దేశంలో నిరుద్యోగం తీవ్రంగా పెరిగి డిగ్రీలు,పిజీలు చేసిన వారికి కూడా ఉపాధి కల్పించలేని దయనీయ స్థితి నెలకొన్నదంటూ, పాలకులు పేదరిక నిర్మూలనకు, శాశ్వత ఉపాధి కల్పనకు బదులు పల్లెల్లో ఉపాధిహామీ పథకాన్ని తెచ్చారని దాన్నికూడా సరిగా నిర్వహించక పోవటంతో పేదల పరిస్థితీ దయనీయంగా మారిందన్నారు.

పట్టణాల్లో పనిచేసే భవణ నిర్మాణం కార్మికులు,బట్టల షాపులు, చిన్నచిన్నకిరాణా షాపులను మింగేసిన డి మార్టు షాపుల్లో పనిచేసే వారి జీవనం దుర్లభంగా తయారైందంటూ, అసంఘటిత రంగాల వారంతా రైతులు, వ్యవసాయ కూలీలు సంఘాలు కట్టుకొని, కూలీ రేటు పెంపుదలకై, గిట్టుబాటు ధరకై పోరాటాలు చేయవల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు.

దేశంలోనే వివిధ రంగాల్లోని మెజారిటీ పేదలంతా ఏకమై, కార్మిక వర్గ పోరాటాలలో పాలుపంచుకుంటేనే ఈ దోపిడీవరా?ల రాజ్య పీడనలను విదిలించుకొని, మనిషిని మనిషిగా చూసే, స్త్రీలు పురుషలు మనుషలందరూ సమానమనే సమ సమాజం పేదల రాజ్యం ను సాధించుకుంటామని దానికై గ్రామ గ్రామాన సంఘాల్లో చేరీ పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా లోని వివిధ ప్రాంతాలకు చెందిన 60 మంది ప్రతి నిధులు, వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు, మైదం పాణి,అర్షం అశోక్, ఎ.శ్రీనివాస్, స్వామి, కొత్తపల్లి శివ, నర్సంపేట డివిజన్ సహాయ కార్య దర్శి అడ్డూరి రాజు, ధార లింగయ్య,మల్లేష్,మదుసూదన్ రెడ్డి, చొప్పరి పైడి,కొమురయ్య,మహిళా కామ్రేడ్స్ తదితరులు పాల్గొన్నారు.

# మహా అన్నదాన కార్యక్రమాని హనుమాన్ మాల సాములు విజయవంతం చేయాలి

## అన్నదాత బోనాల రాజమౌళి దంపతులు



**గణపురం, నేటిధాత్రి :**
గణపురం మండల కేంద్రంలోని ఘనప సముద్రం కట్ట పైన శ్రీ దక్షిణముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో జూన్ ఒకటవ తేదీ హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ అర్చకులు వేణుగోపాల చార్యులతో బోనాల రాజమౌళి దంపతులు హనుమాన్ విగ్రహానికి చందనంతో జిల్లేడు మాలతో తమలపాకుల పండ్లు తో కలిపి పూజ కార్యక్రమం జరిపిన తర్వాత గుడి ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమాన్ని అన్నదాత బోనాల రాజమౌళి ఉమారాణి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు ఈ మహా అన్నదాన కార్యక్రమానికి హనుమాన్ స్వాములు గ్రామం లోని ప్రజలు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

# ఫర్టిలైజర్ దుకాణలలో తనిఖీలు



**కొత్తగూడ, నేటిధాత్రి :**
మహబుబాబాద్ జిల్లా :కొత్తగూడ మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపు లపై పోలీసుల తనిఖీలు చేసిన ఎస్సై దిలీప్ నిర్వహించరు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బిల్లులు లేకుండా రైతులకు విత్తనాలు మందులు ఇవ్వకూడదు అలాగే మందులు విక్రయించే ముందు వారు నిజంగా వ్యవసాయం చేస్తున్నారా లేదా అని తెలుసుకొని విక్రయంచాలని నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం విత్తనాలు కొనేటప్పుడు బిల్లులు నాణ్యమైన విత్తనాలు తీసుకోవాలని రైతులకు కౌన్సిలింగ్ చేస్తున్న ఎస్ఐ దిలీప్.

# ఇష్టం లేని హెయిర్ కటింగ్ చేపించారాని బాలుడు ఆత్మహత్య



**గంగారం, నేటిధాత్రి :**
మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని చింతగూడెం గ్రామానికి చెందిన కాంతారావు చిన్నకుమారుడు హర్షవర్ధన్ (9) హాస్టల్లో ఉంటూ చదువుతుండగా వేసవి సెలవులకు ఇంటివద్దకు వచ్చాడు. తండ్రి ఇష్టం లేని హెయిర్ కటింగ్ చేయించాడని హర్షవర్ధన్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.

# రైతులకు అవసరమైన మేర ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి

➤జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి
➤వేములవాడలోని పలు ఫర్టిలైజర్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ



**వేములవాడ, నేటిధాత్రి :**
జిల్లాలోని రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత విత్తన, ఎరువుల దుకాణ దారులు, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వేములవాడ టౌన్‌లో గల మన గ్రోమోర్ సెంటర్, శ్రీ లక్ష్మి ఎరువుల విత్తనాలు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, విక్రయాల నిర్వహణను, రిజిస్టర్ లను ,స్టాక్ వివరాలు కలెక్టర్ పరిశీలించారు. వానాకాలం 2024 పంటలకు జిల్లాలో అవసరమైన మేర ఎరువులు, విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు గానే స్టాక్ పెట్టుకుని రైతులకు సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నదని, మన జిల్లాలో సైతం ఎరువుల నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడా కొరత రాకుండా అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన మేర ఎరువుల నిలువలు అందుబాటులో ఉంచుకోవాలని, ఎరువుల కొరత రాకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ సూచించారు. దుకాణాల్లో నకిలీ విత్తనాలు అమ్మకూడదనీ, అమ్మినచో కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతులకు సరిపోయే పత్తి విత్తనాలు అందుబాటులో ఉంచాలని, ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తూ రైతులను మోసం చేస్తే %ూణ% చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, ఏఓ సాయి కిరణ్ తదితరులు ఉన్నారు.

# ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరణ



**భద్రాచలం, నేటిధాత్రి :**
భద్రాచలం నియోజకవర్గం. భద్రాచలంలో జీవిత బీమా సంస్థకు నూతన బ్రాంచ్ మేనేజర్‌గా శుక్రవారం నాడు పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా మేనేజర్ చక్రవర్తికి %ూ౫ూఖీ౫%1964 శాలువా. పుష్పగుచ్చం ఇచ్చి ఘన స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా ఏజెంట్లను ఉద్దేశించి మేనేజర్ మాట్లాడుతూ. తగిన సూచనలు సలహాలు ఇస్తూ అందరు సహకారంతో బ్రాంచ్ మొదటి స్థానంలో ఉంచుటకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు. పరిమి శ్రీనివాసరావు. గాదే వెంకటరెడ్డి. సీనియర్ ఏజెంట్ గోపాలరాజు అధ్యక్షులు.బి.ఎం.వి ఆర్ ఎస్ వర్మ .సెక్రటరీ. ఎం నరసింహ రావు. ఓ కృష్ణార్జున రావు. కోశాధికారి. సాయి. కె సురేష్. పి. ఉపేంద్ర. పూస సాయిబాబు. స్వతంత్ర రెడ్డి. కాశీ విశ్వనాథ్. వంశీ సాయి .బాలచందర్ రెడ్డి. ఎస్కే పాషా. రాజేశ్వరి. నరేందర్ రెడ్డి. రాములు. ఖగేంద్ర రెడ్డి. వై గణపతి. సిహెచ్ వెంకన్న. తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో టవేరా తో కుటుంబం పరార్

➤పని చేయని సీసీ కెమెరాలు
➤సత్రంలో ఆధార్ కార్డులు లేకుండానే గది కేటాయింపు

**భద్రాచలం, నేటిధాత్రి :**
సిసి కెమెరాలు పనిచేయకపోవడం వల్ల ఏం జరుగుతుందో, ఇటీవల భద్రాచలం చోటు చేసుకున్న సంఘటన ఉదాహరణగా చెప్పవచ్చు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ సంఘటనపై వివిధ వర్గాలనుండి వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాచలం లోని ఒక ప్రైవేట్ సత్రం కు ఈ నేల 15 వ తేదీ రాత్రి సుమారు ఆరుగురు సభ్యులున్న కుటుంబం వచ్చింది. ఆ కుటుంబం ఎక్కడినుండి వచ్చిందో తెలియదు సత్రం లో ఆధార్ కార్డులు ఇవ్వాల్సి ఉండగా అవి ఇవ్వలేదు. ఫోన్ స్విచ్ ఆఫ్ అయిందని, బ్యాగ్ లో ఉన్నాయని సత్రం వాళ్ళకు చెప్పినట్టు సమాచారం. అలాగే తమకు వేరే ప్రాంతానికి వెళ్లేందుకు ఒక వాహనం అద్దెకు కావాలని సత్రం వాళ్ళను కోరారు. సత్రం యజమాని ఒక టవేరా మాట్లాడి పెట్టారు. ముందుగా తాము ఆ వాహనానికి పూజలు చేయాలనీ కోరటం తో కార్ యజమాని తాళం కూడా ఇచ్చేసి వెళ్లారు. పూజలు చేసి తాళం కౌంటర్ లో ఇమ్మని వాహనం యజమాని లేదా డ్రైవర్ చెప్పాడు. తాళం కౌంటర్ లో ఇవ్వకుండా, వాహనం తో సహా తెల్లవారు జామున కారు తో సహా ఉడాయించారు. వివరాలు లేవు, ఆధార్ కార్డు లు లేవు, సీసీ కెమెరాలు పని చేయడం లేదు. నిందితుల కోసం పోలీసులు గాలీస్తున్నట్లు సమాచారం.

# విత్తన షాప్‌లను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి



**లక్షెట్టిపేట (మంచిర్యాల), నేటిధాత్రి:**
పట్టణంలోని విత్తనాల డీలర్ షాప్ లను జిల్లా వ్యవసాయ అధికారి గారు శ్రీమతి %జు%. సురేఖ గారు తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీ లో స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్, రైతు వారి విత్తన డిస్ట్రిబ్యూషన్ రిజిస్టర్ వెరిఫై చేయడం జరిగింది. రైతులకు తప్పని సరిగా బిల్స్ ఇవ్వాలని, విత్తనాలు %వీ౯ా% కి మించి అమ్మరాదు అని, అన్ని రిజిస్టర్ లు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆదేశించడం జరిగింది. ఈ తనిఖీ లో %ణూూ% వెంట మండల వ్యవసాయ అధికారి %జష్ట% ప్రభాకర్, పాల్గొనడం జరిగింది.

# రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



**జమ్మికుంట (టౌన్), నేటిధాత్రి :**
తేదీ 31-05- 2024 ఉదయం ఒక గుర్తు తెలియని పురుషుడు వయస్సు సుమారు 60 నుండి 65 సంవత్సరాలు కళ్ళను బట్టి అంధుడు అని తెలియుచున్నది రామగుండం - పెద్దంపేట రైల్వే స్టేషన్ల మధ్య బాహుశ ఏదో రైలుబండి నుండి క్రింద పడుట వలన గాని లేదా ఏదైన కారణంగా గాని చనిపోయి ఉండవచ్చును. మృతుని వద్ద ఎలాంటి అడ్రస్ ఆధారాలు లేవు, తెలుపు బ్లూ బూడిద రంగు నిలువు గీతలు గల డిజైన్ ఫుల్ షర్ట్, నలుపు తేదీ 31-05- 2024 ఉదయం ఒక గుర్తు తెలియని పురుషుడు వయస్సు సుమారు 60 నుండి 65 సంవత్సరాలు కళ్ళను బట్టి అంధుడు అని తెలియుచున్నది రామగుండం - పెద్దంపేట రైల్వే స్టేషన్ల మధ్య బాహుశ ఏదో రైలుబండి నుండి క్రింద పడుట వలన గాని లేదా ఏదైన కారణంగా గాని చనిపోయి ఉండవచ్చును. మృతుని వద్ద ఎలాంటి అడ్రస్ ఆధారాలు లేవు, తెలుపు బ్లూ బూడిద రంగు నిలువు గీతలు గల డిజైన్ ఫుల్ షర్ట్, నలుపు బ్రౌన్ రంగు చెక్స్ డిజైన్ గల ప్యాంట్ ధరించి ఉన్నాడు. శవాన్ని గవర్నమెంట్ హాస్పిటల్ పెద్దపల్లి మార్చురీ లో భద్ర పర్చనైనది. ఇట్టి కేసు జి. తిరుపతి ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రామగుండం దర్యాప్తు చేస్తున్నారు. ఏమైన వివరాలు తెలిసినచో ఫోన్ నెంబరు 9949304574, 8712658604 కి తెలియ పరుచగలరు.బ్రౌన్ రంగు చెక్స్ డిజైన్ గల ప్యాంట్ ధరించి ఉన్నాడు. శవాన్ని గవర్నమెంట్ హాస్పిటల్ పెద్దపల్లి మార్చురీ లో భద్ర పర్చనైనది. ఇట్టి కేసు జి.తిరుపతి ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రామగుండం దర్యాప్తు చేస్తున్నారు. ఏమైన వివరాలు తెలిసినచో ఫోన్ నెంబరు 9949304574, 8712658604 కి తెలియ పరుచగలరు.

# జిల్లా సెక్రెటరీగా సత్తి శ్రీనివాస్ రెడ్డి



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండలం బస్సాపూర్ గ్రామానికి చెందిన సత్తు శ్రీనివాస్ రెడ్డిని జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీగా నియమించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభుత్వ విప్ఆది శ్రీనివాస్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున కర్గే పార్టీ అగ్ర నాయకులు సోనియా గాంధీ రాహుల్ గాంధీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తూ తన నియమాకానికి సహాయ పడిన సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ కాంగ్రెస్ నేత చక్రధర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా తన నియామకానికి కృషిచేసిన నియోజకవర్గపార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నేత శివప్రసాద్ జెడ్పిటిసి మంజుల లింగారెడ్డి గోనె ఎల్లప్ప భరత్ గౌడ్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనృసింహస్వామి ఆలయ హుండీల లెక్కింపు



**మంగపేట, నేటిధాత్రి :**
మండలంలోని మల్లూరు శ్రీ లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన హుండీలను గురువారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ మహబూబాబాద్ డివిజన్ పరిశీలకులు కవిత, ఆలయ కార్యనిర్వాహణాధికారి మహేష్ పర్యవేక్షణలో హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో మార్చి 27వ తేదీ నుండి మే 29వ తేదీ వరకు ఏర్పాటు చేసిన 13 హుండీలను స్వామి వారి కల్యాణ మండపంలో లెక్కింపు నిర్వహించారు. భక్తులు స్వామి వారికి సమర్పించిన కానుకల ద్వారా రూ.11,62,774 రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి మహేష్ వెల్లడించారు. ఈ లెక్కింపులో అమెరికా డాలర్స్ 15, మలేషియా డాలర్స్ 2 వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి మహేష్, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మహబూబాబాద్ డివిజన్ పరిశీలకులు కవిత, ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ, రాఘవ చార్యులు, ఈశ్వర్ చంద్ శర్మ, పవన్ కుమార్ చార్యులు, ఆలయ సిబ్బంది, నిమ్మల రాజు జానపద కళాకారుల బృందం పాల్గొన్నారు.

# నిరుపేద వృద్ధ మృతుని అంతక్రియలకు గ్రామస్తుల ఆర్థిక సహాయం

**జమ్మికుంట, నేటిధాత్రి :**
జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన తాటికొండ రాజ మొగిళి వయస్సు 85 సంవత్సరాలు గురువారం సాయంత్రం అనారోగ్యంతో మృతిచెందారు ఈ మేరకు మృతుడి కుటుంబానికి శుక్రవారం రోజున కోరపల్లి గ్రామస్తుడైన పోల్సాని విజేందర్ రావు 5000 ఎంపీటీసీ మమతా మోహన్ 5000 కోరపల్లి మాజీ సర్పంచ్ కందికట్ల మధుసూదన్ 5000 పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ పిఎంకె ఫౌండేషన్ వారు 6000 రూపాయల ఆర్థిక సాయం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాల్లో నిరుపేద కుటుంబాలు ఎవరైతే ఉంటారో వారికి చేయూతనిచ్చేందుకు తన వంతు సహాయం చేస్తానని పేర్కొన్నారు పిఎంకె ఫౌండేషన్ ద్వారా ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు తాను ఎల్లప్పుడు సిద్ధంగా ఉన్నానని భరోసా ఇచ్చారు దీంతోపాటుగా గ్రామస్తులు సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు పల్లె రవి గౌడ్ గండి రంజిత్ గిరవేన రాజయ్య యాదవ్ గిరవేన బిక్షపతి యాదవ్ ఆటో రాజిరెడ్డి మామిడోస్ రవీందర్ దొగ్గల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యాదవుల గంగమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలు



**కారేపల్లి, నేటిధాత్రి :**
ఖమ్మం జిల్లా సింగరేణి మండలం మాదారం గ్రామంలో కొలువైన గంగమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవ సందర్భంగా వేద పండితులు బ్రహ్మశ్రీ వెలవలపల్లి వెంకట సురేష్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా కోరిన వారి కొంగుబంగారంగా పూజలు అందుకుంటూ యాదవుల ఇలవేల్పుగా నిలిచిన గంగమ్మ తల్లికి సహస్ర గట్టాబిషేకం మరియు అమ్మవారి కుంకుమ పూజలు హోమాలు నిర్వహించారు అనంతరం అమ్మవారికి యాదవుల ప్రతి ఇంటి నుంచి ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మవారికి మంద గంపలు సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో మందేచు కథలు చెప్పడం జరిగింది. తదుపరి అమ్మవారికి బోనాలు పోతురాజుకు గొర్రెపోతుల నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ తల్లి ఆలయ చైర్మన్ జడ వెంకటేశ్వర్లు ఎంపీటీసీ భాగం రూప మాదారం పెద్దగోల్ల కంచం కోటయ్య సారగొల్ల మర్లపాటి శ్రీను మాదారం యాదవుల సంఘం ద్వారా అధ్యక్షుడు బట్టు సంగయ్య బట్టు నరసయ్య బట్టు వెంకటేశ్వర్లు లింగయ్య నరేష్ ,సంజీవ రావు మరియు ఆలయ కమిటీ సభ్యులు కుల పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కౌంటింగ్ కు పటిష్ట బందోబస్తు



**డెస్క్, నేటిధాత్రి :**
వచ్చే నెల జూన్ 4వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ కు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ జానకి షర్మిల అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సంజయ్ గాంధీ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను శుక్రవారం పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద మూడంచెల బాధ్యత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎంట్రీ పాసులు ఉన్నవారికే అనుమతి ఉంటుందని పేర్కొన్నారు.

# వ్యవసాయ కళాశాలలో రెండవ సంవత్సర దినోత్సవం



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండలం జిల్లెల్లలోబాబు జగ్జీవన్ రావ్ కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రెండవ కళాశాల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి కరీంనగర్ డైరీ చైర్మన్ రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ వ్యవసాయ విద్య అనుభవాలను రాజకీయ అనుభవాలను విద్యార్థులు పంచుకున్నారు ప్రస్తుతం తెలంగాణలో నెంబర్ వన్ డైరీ గా కరీంనగర్ డైరీ ఎలా అభివృద్ధి చెందిందో వివరించారు విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం అని ధైర్యంతో ముందుకు సాగాలని వచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు కరీంనగర్ డైరీ రైతులకు అన్ని రకాల ఆర్థిక సహాయం అందిస్తూ పశువులకు కూడా అంబులెన్స్ సౌకర్యం కల్పించామని రైతులకు 65 సంవత్సరాలు పైబడిన రైతులకు పెన్షన్ కూడా అందిస్తున్నామని విద్యార్థులు కూడా బాగా చదివి సమాజానికి సేవ చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు అగ్రికల్చర్ డాక్టర్ సీమ మాట్లాడుతూ కరీంనగర్ డైరీ చైర్మన్ నాగేశ్వరరావు గారిలా విద్యార్థులు ఎదగాలని విద్యార్థుల వ్యవసాయంలో కొత్త సాంకేతిక ఉపయోగించుకొని అధిగమించాలని విద్యార్థులు సహనంతో విజయం సాధించాలని అన్నారు ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డాక్టర్ శ్రీదేవి కళాశాల విషయాలన్నీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల మేఘ జైన్ సిటీ ఆవిష్కరించారు ఇట్టి కార్యక్రమానికి వెల్కమ్ అడ్రస్ కళాశాల కుమారస్వామి డాక్టర్ చిరంజీవి కార్యక్రమానికి హాజరై న వారికి ధన్యవాదాలు తెలిపారు అనంతరం వివిధ ఆటోలో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిధి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులందరూ ఆటపాటలతో కార్యక్రమాన్ని హుషారు సందడిగా ముగింప చేశారు.

# శ్రీ సాయి మందిరానికి రెండు లక్షల విరాళం



**భద్రాచలం, నేటిధాత్రి :**
జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరానికి రెండు లక్షల రూపాయలు విరాళం అందినది. భద్రాచలం వాస్తవ్యులు పద్మ క్లాత్ స్టోర్స్ గొండేల రత్నకుమారి %ఒ/శీ% లేటు గోండెల వెంకటేశ్వరరావు పేరు మీదుగా వారి మనుమడు, కోడలు కలిసి శ్రీ సాయిబాబా వారికి చేయించనున్న స్వర్ణ సింహాసనమునకు (బంగారు పూతతో ) రెండు లక్షల విరాళమును ఆలయ అధ్యక్షులు, కోశాధికారి తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి కుంచాల రమేష్ లకు అందజేశారు. అనంతరం దాతలను శాలువాతో సత్కరించి బాబా వారి మేమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సభ్యులు మందరపు నాగరాజు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గండ్ర యువసేన రామప్ప గుడిలో పూజలు



**గణపురం, నేటిధాత్రి :**
గణపురం మండలం బస్వరాజు పల్లి గ్రామానికి చెందిన గండ్ర యువసేన హనుమాన్ మాల దీక్షలో భాగంగా పాలంపేటలో రామప్ప గుడి శివాలయంలో అర్చకులతో గండ్ర యువసేన 11 రోజుల హనుమాన్ దీక్షను పురస్కరించుకొని చివరి పూజ రామప్ప గుడిలో ఘనంగా పూజలను జరుపుకొని జూన్ ఒకటో తారీకు రోజు హనుమాన్ విరమాలకు సిద్ధమవుతున్న హనుమాన్ మాల ధారణ సాములు మిట్టపల్లి అరవింద స్వామి అఖిల్ స్వామి మహేందర్ స్వామి అశోక్ స్వామి పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

## ఏఈ కేతావత్ హరీసింగ్

**కూకట్పల్లి, నేటిధాత్రి :**
శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మియాపూర్ ప్రాంతంలో ఉన్న మయూరి సబ్‌స్టేషన్ 33/ 11 కె.వి మరమ్మతుల కారణంగా,శనివారం రోజు ఉదయం 2 గంటల నుండి 4-30ల వరకు కరెంటు ఉండబోదని మయూరి నగర్ సబ్‌స్టేషన్ ఏఈ కేతావత్ హరీసింగ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అదేవిధంగా 11 కెవి ప్రశాంత్ నగర్ ఏరియాలోకి వచ్చే ప్రశాంత్ నగర్ సాయిబాబా దేవాలయం, వాటర్ ట్యాంక్ లైన్, ఓల్డ్ ఏజ్ హోమ్, జీఎల్ఆర్ కామన్ సర, చిండింగ్ అండ్ ఎజి స్పోర్ట్స్ ఏరియా మయూరి నగర్ ఓల్డ్ ఏజ్ హోమ్ కోరు కొండ స్కూల్, తదితర ప్రాంతాలలో కరెంటును తొలగించనున్నట్లు ఏఈ తెలియజేశారు. వినియోగదారులు తమ సిబ్బందికి సహకరించాలని చేశారు.




# అల్లు అర్జున్ 'పుష్ప'కు పోటీగా వస్తున్న కీర్తి సురేష్ 'రఘు తాతా'





సౌత్ ఇండియా స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ గురించి ప్రత్యేకంగా సినీ ప్రేమికులకు పరిచయం చేయాల్సిన అవసరం లేదు. నేను శైలజతో తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి అనతికాలంలోనే స్టార్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకుంది. ఇక గత ఏడాది దసరా సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ భామ ప్రస్తుతం తెలుగు సినిమాలకు బ్రేక్ ఇచ్చేసి వరుసగా తమిళంతో పాటు బాలీవుడ్ సినిమాలు చేస్తుంది. ఇప్పటికే హిందీ నటుడు వరుణ్ ధావన్‌తో ఒక సినిమా చేస్తున్న ఈ భామ తాజాగా 'రఘు తాతా' అంటూ ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ఈ సినిమాకు సుమన్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ నుంచి రీసెంట్‌గా టీజర్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా మూవీ విడుదల తేదీని అనౌన్స్ చేశారు మేకర్స్. ఈ సినిమాను స్వాతంత్ర్య దినోత్సవం కానుకగా ఆగష్టు 15న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. అయితే అదే రోజు తెలుగులో అల్లు అర్జున్ పుష్ప విడుదల కానుంది. దీంతో ఆగష్ట్ 15న రెండు పెద్ద సినిమాలు పోటీ పడనున్నట్లు తెలుస్తుంది.

ఇక రఘు తాతా టీజర్ చూస్తే.. నేషనల్ క్యాడెట్ కార్ప్స్ లో క్యాడెట్ శిక్షణ పొందుతున్న కీర్తి సురేష్ పాత్రతో టీజర్ ప్రారంభమవుతుంది. అయితే మాస్టర్ హిందీలో శిక్షణ ఇస్తుండగా.. నాకు హిందీ రాదు తమిళంలో చెప్పండి సార్ అంటూ కీర్తి సురేష్ చెబుతుంది. దీంతో ఈ చిత్రం తమిళ ప్రజలపై హిందీని రుద్దడం చుట్టూ తిరుగుతున్నట్లు తెలుస్తుంది. ఒక సన్నివేశంలో హిందీ పరీక్ష రాస్తేనే ఉద్యోగంలో ప్రమోషన్ వస్తుంది అంటే దానిని కీర్తి సురేష్ తిరస్కరించడం చూడవచ్చు. 'సలార్' తో సక్సెస్ అందుకున్న హొంబలే ఫిల్మ్స్ బ్యానర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. ఎంఎస్ భాస్కర్, రవీంద్ర విజయ్, దేవదర్శిని, రాజీవ్ తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. షాన్ రోల్డన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నాడు.

## మహేష్-రాజమౌళి సినిమాలో ఛాన్స్ వస్తే..





మహేష్-రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కబోతోన్న సినిమాలో ఛాన్స్ వస్తే వెంటనే ఓకే చేస్తానని అన్నారు 'కట్టప్ప' సత్యరాజ్ . మిలియన్ స్టూడియో బ్యానర్‌పై ఎం ఎస్ మన్జూర్ సమర్పణలో గుహన్ సెన్నియప్పన్ తెరకెక్కించిన చిత్రం 'వెపన్' . ఈ చిత్రంలో సత్యరాజ్, వసంత్ రవి, తాన్యా హోప్ ప్రముఖ పాత్రలను పోషించారు. ఈ మూవీ జూన్ 7న విడుదల కాబోతోన్న సందర్భంగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను గురువారం హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సత్యరాజ్ మాట్లాడుతూ.. పెన్, మైక్, మీడియా అనేది రియల్ వెపన్. ఓటు అనేది మరో గొప్ప వెపన్. తాన్యా హోప్ ఆంగ్లో ఇండియన్. కానీ తెలుగులో చక్కగా మాట్లాడింది. నేను తెలుగులో 'అందరికీ నమస్కారం' మాత్రమే చెబుతున్నాను. ప్రస్తుతం భాష అనేది హద్దుగా లేదు. 'బాహుబలి' సినిమా ఎన్నో భాషల్లోకి వెళ్లింది. ఈ 'వెపన్' మూవీ కూడా అలాంటి చిత్రమే. ఇది పెద్ద హిట్ కాబోతోంది. సూపర్ హ్యూమన్ సాగా కాన్సెప్ట్‌తో రాబోతోంది. ఇదొక కొత్త ట్రెండ్ కాబోతోంది. గుహన్ మంచి కథను రాసుకున్నారు. వసంత్ రవి జైలర్‌లో అద్భుతంగా నటించారు. యంగ్ టాలెంటెడ్ యాక్టర్లతో నటించడం ఆనందంగా ఉంటుంది. నిర్మాత మన్జూర్ ఈ మూవీకి ఎంతో ఖర్చు పెట్టారు. జూన్ 7న మా చిత్రం రాబోతోంది. 'కల్కి' సినిమాకు మా చిత్రానికి మధ్యలో 20 రోజులున్నాయి. మా సినిమాను అందరూ చూసి ఎంకరేజ్ చేయండని కోరారు.

ఇంకా మీడియా అడిగిన ప్రశ్నకు కట్టప్ప సమాధానాలు ఇచ్చారు. అందులో ముఖ్యంగా 'బాహుబలి'లో చేసిన 'కట్టప్ప' పాత్ర మీకు ఎంతో పేరు తెచ్చింది. ఇప్పుడు రాజమౌళి తెరకెక్కించబోతోన్న సినిమాలో మీరు నటిస్తున్నారా? అనే ప్రశ్నకు సమాధానమిస్తూ.. "రాజమౌళి కి నేను ఎంతగానో రుణపడి ఉన్నా. బాహుబలి తో ప్రపంచానికి నన్ను కట్టప్పగా పరిచయం చేశారు. నన్ను అందరూ ఇప్పుడు కట్టప్పగానే గుర్తు పెట్టుకున్నారు. ఇప్పుడొచ్చిన బాహుబలి యానిమేషన్ సిరీస్‌లో కూడా నా పాత్రని బాగా హైలెట్ చేశారు. ఇప్పుడాయన మహేష్ బాబు తో చేస్తున్న ప్రాజెక్ట్‌కు సంబంధించి ఇంత వరకు నన్నెవరూ సంప్రదించలేదు. ఒకవేళ రాజమౌళి ఇందులో కూడా ఓ పాత్ర ఇస్తే మాత్రం తప్పకుండా చేస్తానని చెప్పుకొచ్చారు




## కాలంతో పాటు మనం మారాలి.. ఎమోషనల్‌గా 'మ్యూజిక్ షాప్ మూర్తి' ట్రైలర్

టాలీవుడ్ సీనియర్ నటుడు అజయ్ ఘోష్ ) ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మ్యూజిక్ షాప్ మూర్తి'. శివ పాలడుగు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో చాందినీ చౌదరి కథానాయికగా నటిస్తుంది. ఫ్లై హై సినిమాస్ బ్యానర్‌పై హర్ష గారపాటి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం జూన్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక విడుదల తేదీ దగ్గరపడటంతో వరుస ప్రమోషన్స్ చేస్తున్నారు మేకర్స్. ఇప్పటికే సినిమా నుంచి టీజర్‌ను విడుదల చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మూవీ నుంచి ట్రైలర్‌ను వదిలారు మేకర్స్.ట్రైలర్ గమనిస్తే..

గుంటూరులో ఒక మ్యూజిక్ షాప్ నడుపుతుంటాడు 50 ఏండ్ల మూర్తి (అజయ్ ఘోష్). అయితే కాలం మారి యువత టెక్నాలజీకి అలవాటు పడడంతో తన మ్యూజిక్ షాప్‌కు జనాలు రావడం మానేస్తారు. ఈ క్రమంలోనే తనకి డీజే ఆపరేటర్ అవ్వాలని కోరిక పుడుతుంది. అయితే ఆ విషయం ఇంట్లో తన భార్యకి చెప్పిన, బయట స్నేహితులకు చెప్పిన ఈ వయసులో డీజే ఏంటి అంటూ ఎగతాళి చేస్తుంటారు. ఈ క్రమంలోనే తన డ్రీమ్ కోసం మూర్తి ఏమి చేశాడు అనేది సినిమా స్టోరీ. చాలా రోజుల తర్వాత ఒక కొత్త కాన్సెప్ట్‌తో అజయ్ ఘోష్ ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఆమని, అమిత్ శర్మ, భాను చందర్, దయానంద్ రెడ్డి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తుండగా.. సత్య కిషోర్ బచ్చు, వంశీ ప్రసాద్ రాజా వాసిరెడ్డి, సత్యనారాయణ పాలడుగు సహ నిర్మాతలుగా వ్యవహారిస్తున్నారు.

# అప్పటిదాకా అలా చేస్తా



### సప్త సాగరాలుదాటి భామ ఛైత్ర జే అచర్

రక్షిత్ శెట్టి హీరోగా నటించిన సప్త సాగరాలు దాటి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది కన్నడ భామ ఛైత్ర జే అచర్ . సోషల్ మీడియాలో చురుకుగా ఉండే ఈ భామ తాజాగా షేర్ చేసిన ఫొటోలు నెట్టింట సెగలు రేపుతున్నాయి. స్విమ్ షూట్‌లో స్విమ్మింగ్ పూల్‌లో దిగిన ఈ భామ నీటిలో తడిసిముద్దయింది. కాటుక కండ్లతో మత్తెక్కించే హావభావాలతో హొయలుపోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. త్వరలోనే స్విమ్మింగ్ నేర్చుకుంటా. కానీ అప్పటివరకు ఇలా మెస్మరైజింగ్ పోజులతో మేనేజ్ చేస్తానంటూ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌కు క్యాప్షన్ ఇచ్చింది. ఈ స్టిల్స్ ఇప్పుడు నెట్టింట కుర్రకారుకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి.

## లంకల రత్న టు టైగర్ రత్నాకర్.. విశ్వక్‌సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మాస్ ట్రీట్ ఎలా ఉందంటే..?..?

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ , నేహాశెట్టి కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి . ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య డైరెక్షన్‌లో మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ మూవీ నేడు ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి వచ్చింది. ఈ మూవీలో రాజోలు భామ అంజలి మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. గోపరాజు రమణ కీలక పాత్రలో నటించారు.

ఇంతకీ కథ ఏంటంటే..? లంకల రత్న (విశ్వక్‌సేన్), స్టోరీ ఇంట్రడక్షన్ తర్వాత రత్నమాలగా అంజలి ఎంట్రీ ఇస్తుంది. విశ్వక్‌సేన్, అంజలి మధ్య కొన్ని సన్నివేశాల తర్వాత అదిరిపోయే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో ఇంటెన్స్ ఫైట్ సాగుతుంది. భవిష్యత్ కోసం పెద్ద ప్లాన్ వేసిన విశ్వక్‌సేన్ ఎమ్మెల్యే దొరసామి రాజు (గోపరాజు రమణ) టీంలో జాయిన్ అవుతాడు. అనంతరం నేహాశెట్టి ఊళ్లో గొప్ప పేరున్న నానాజీ కూతురు (నాజర్) బుజ్జిగా అందరికీ పరిచయమవుతుంది.

**ఎమ్మెల్యే టైగర్ రత్నాకర్‌గా..**

కొంత కామెడీ ట్రాక్ తర్వాత విశ్వక్‌సేన్, నేహాశెట్టి మధ్య రొమాంటిక్ సన్నివేశాలు.. ఇద్దరి మధ్య ప్రేమను హైలెట్ చేస్తూ మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసే సుట్టంలా సూసి చార్ట్ బస్టర్ సాంగ్ వస్తుంది. ఆసక్తికరంగా విశ్వక్‌సేన్ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వడం, ఎమ్మెల్యే అవడంతో లంకల రత్నాకర్ కాస్తా టైగర్ రత్నాకర్‌గా మారిపోతాడు. తదనంతరం కథలో షాకింగ్ ట్విస్ట్ బయటపడటంతో పోలీస్ స్టేషన్‌లో ఇంటెన్స్ యాక్షన్ పార్టు.. మరో ట్విస్ట్‌తో విరామం పడుతుంది.

డార్క్, ఎక్జయిటింగ్, మాస్ ఎలిమెంట్స్‌తో విశ్వక్‌సేన్ మాస్ అప్పియరెన్స్ తో సాగుతుంది. అంజలి , నేహా శెట్టి పాత్రలు ఒకే అనిపించేలా ఉంటాయని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. . మొత్తంగా ఫస్ట్ హాఫ్ బోరింగ్ లేకుండా సాగుతుందని ఇప్పటివరకు వచ్చిన కామెంట్స్ చెబుతున్నాయి.

సెకండాఫ్‌లో.. ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌లో సాయికుమార్ గెద్దరాజుగా పరిచయం అవుతాడు. విలేజ్ చుట్టూ తిరిగే రాజకీయాలతో కూడిన సన్నివేశాలుంటాయి. విశ్వక్‌సేన్ కొత్త ప్రయాణంలో ఎదుర్కొనే సవాళు ,, ట్రాన్స్‌ఫార్మేషన్‌ను హైలెట్ చేస్తూ.. భవిష్యత్ బాగుండాలంటే తన ప్రవర్తన మార్చుకోవాలని నేహాశెట్టి విశ్వక్‌సేన్‌ను హెచ్చరిస్తుంది. కొన్ని నాటకీయ పరిణామాల తర్వాత అయేషా ఖాన్‌తో మోత స్పెషల్ సాంగ్ వస్తుంది.

సాగతీతగా అనిపించే కథనం, నిదానంగా సాగే సీన్లతో ఫస్ట్ హాఫ్‌తో సెకండాఫ్ పోలిస్తే డల్‌గా అనిపించగా.. అదిరిపోయే ఫైట్స్‌లో విశ్వక్‌సేన్ ఊరమాస్ సంభవాన్ని చూడొచ్చని అంటున్నారు నెటిజన్లు.



మరి మాస్ కా దాస్ తాజా సినిమా కలెక్షన్లు ఎలా ఉండబోతున్నాయనేది తెలియాల్సి ఉంది.

## 'గం..గం..గణేశా' మూవీ రివ్యూ.. ఆనంద్ దేవరకొండ కమర్షియల్ థ్రిల్లర్ ఆకట్టుకుందా.?

టాలీవుడ్ యువ నటుడు ఆనంద్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'గం..గం..గణేశా' (%+ఖుఎ +ఖుఎ +ఖుఅవంఫ్టు%). ఫన్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ చిత్రాన్ని హై-లైఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మించారు. ఉదయ్ శెట్టి ఈ సినిమాతో డైరెక్టర్‌గా ఎంట్రీ ఇచ్చాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్‌లు విడుదల చేయగా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. తాజాగా ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇక కామెడీతో పాటు రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం ఎలా ఉందో రివ్యూ చూసుకుంటే.

ఈ సినిమా కథ విషయానికి వస్తే.. గణేశ్ (ఆనంద్ దేవరకొండ) ఒక అనాథ. తన స్నేహితుడు ఇమాన్యూయల్‌తో కలిసి చిన్నప్పటినుంచే దొంగతనాలు చేయడం మొదలు పెడతాడు. మరోవైపు శ్రుతి (నయన్ సారిక)తో ప్రేమలో ఉంటాడు. అయితే శ్రుతి మాత్రం తనకు బెటర్ ఆప్షన్ దొరకగానే గణేశ్‌ని వదిలి వెళ్లిపోతుంది. అయితే ఈ క్రమంలోనే గణేష్ అనుకోకుండా ఒక డైమండ్‌ను దొంగతనం చేస్తాడు. ఆ డైమండ్ కోసం ఒక గ్యాంగ్ గణేష్ వెంటపడుతుంది. ఈ క్రమంలో ఆ డైమండ్ కోసం గణేశ్ ఏం చేశాడు ?, అసలు ఆ డైమండ్ ముంబై నుంచి తెస్తున్న గణేశ్ విగ్రహంలోకి ఎలా వెళ్ళింది ?, మరో వైపు అదే గణేశ్ విగ్రహంలోకి 100 కోట్లు ఎలా వచ్చాయి ? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

విశ్లేషణ: క్రైమ్ కామెడీ జోనర్‌లో తెలుగులో సినిమాలు రావడం చాలా అరుదు. తాజాగా ఈ కోవలోనే వచ్చింది ఈ చిత్రం. ఇక టీజర్, ట్రైలర్‌లతోనే మంచి బజ్ క్రీయేట్ చేసిన ఈ చిత్రం ప్రేక్షకుల అంచనాలను అందుకోవడంలో సక్సెస్ అయ్యింది. ఈ సినిమాలో గణేశ్ పాత్రకు సంబంధించిన డైమండ్ ట్రాక్.. అలాగే మరోవైపు వంద కోట్లు ట్రాక్.. ఆ ట్రాక్ తో ముడి పడిన మిగిలిన పాత్రలు.. ఆ పాత్రల తాలూకు పాయింట్ ఆఫ్ వ్యూస్.. ఇలా మొత్తానికి "గం గం గణేశా" సినిమా కొన్ని చోట్ల ఆకట్టుకుంది. ముఖ్యంగా కామెడీ టోన్ తో సాగే కొన్ని సస్పెన్స్ సీన్స్ అండ్ ట్విస్ట్ లు అండ్ ఎమోషన్స్ వంటివి సినిమాకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

నటీనటులు: నటనపరంగా ఆద్యంతం ఆకట్టుకుంటాడు ఆనంద్ దేవరకొండ. తన లుక్స్ అండ్ ఫిజిక్ బాగా




మెయింటైన్ చేశాడు. తన రియలిస్టిక్ యాక్టింగ్ తో ఆకట్టుకుంటూ సినిమాకే హైలెట్ గా నిలిచాయి. శ్రుతి పాత్రలో కనిపించిన నయన్ సారిక అందంగా వుంది. ఇమ్మాన్యుయేల్ పాత్ర నవ్వించేలా ఉంది.

సాంకేతికంగా : టెక్నికల్‌గా ఈ సినిమా టాప్ క్లాస్ లో వుంది. ఆదిత్య జవ్వాది సినిమాటోగ్రఫీ విషయానికి వస్తే.. లొకేషన్స్ అన్ని న్యాచురల్ విజువల్స్ తో ఆకట్టుకోగా.. ఆదిత్య జవ్వాది వాటిని తెరకెక్కించిన విధానం కూడా ఆకట్టుకుంది. సంగీత దర్శకుడు చైతన్ భరద్వాజ్ సమకూర్చిన పాటలు బాగున్నాయి. ఇక దర్శకుడు ఉదయ్ బొమ్మిశెట్టి మొదటి సినిమాతోనే మంచి మార్కులు సంపాదించాడు.

ప్లస్ పాయింట్స్ : ఆనంద్ దేవరకొండ, కామెడీ, క్లైమాక్స్, నిర్మాణ విలువలు

మైనస్ పాయింట్స్ : అక్కడక్కడా నెమ్మదించిన కథనం, స్క్రీన్ ప్లే సరిగ్గా లేకపోవడం,

రేటింగ్ : 2.5/5




# పోర్న్ స్టార్ కేసులో దోషిగా తేలిన ట్రంప్

## ఇవాంక భావోద్వేగ పోస్ట్






**డేస్క్, నేటిధాత్రి:**
శృంగార తార స్టార్మీ డేనియల్ తో అక్రమ సంబంధం కేసులో అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దోషిగా తేలిన విషయం తెలిసిందే. స్టార్మీ డేనియల్‌కు డబ్బులు ఇచ్చిన కేసులో మన్‌హట్టన్ కోర్టు జ్యూరీ ట్రంప్‌ను దోషిగా తేల్చింది. ఈ కేసులో నమోదైన అన్ని ఆరోపణలు రుజువైనట్లు న్యూయార్క్ కోర్టు తేల్చింది. దాదాపు 34 అంశాల్లో ఆయనను దోషిగా నిర్ధరించింది. ఈ నేపథ్యంలో ట్రంప్ దోషిగా తేలడంతో ఆయన కుమార్తె ఇవాంక ట్రంప్ భావోద్వేగానికి గురయ్యారు. ఈ మేరకు తన తండ్రితో ఉన్న చిన్ననాటి ఫొటోను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. ఆ ఫొటోకు 'లవ్ యూ డాడ్' అంటూ హార్ట్ ఎమోజీతో క్యాప్షన్ ఇచ్చారు. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్‌గా మారింది. పోర్న్ స్టార్‌కు డబ్బులు ఇచ్చేందుకు బిజినెస్ రికార్డులను తారుమారు చేసినట్లు ట్రంప్‌పై నేరాభియోగాలు నమోదు అయ్యాయి. మాజీ అటార్నీ మైఖేల్ కోహెన్ ద్వారా ట్రంప్ పోర్న్ స్టార్ స్టార్మీ డేనియల్స్‌కు డబ్బులు చెల్లించారు. అయితే ఆ విషయాన్ని కప్పిపుచ్చేందుకు ట్రంప్ తన వ్యాపార ఖాతాలను మార్చేశారు. ఆ కేసులో కొన్ని రోజుల నుంచి కోర్టు విచారణ జరిగింది. దోషిగా తేలిన ట్రంప్‌కు.. జూలై 11వ తేదీన శిక్షను ఖరారు చేయనున్నారు. ఈ ఏడాది జరగనున్న దేశాధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లిక్ పార్టీ తరపున ట్రంప్ పోటీ పడుతున్న విషయం తెలిసిందే. జూలై 11వ తేదీన తుది తీర్పు ఉంటుందని జడ్జి జువాన్ మెర్చన్ తెలిపారు. ఈ కేసులో ట్రంప్‌కు జైలు శిక్ష లేదా జరిమానా పడే అవకాశాలు ఉన్నాయి. అయితే ఇవాళ మన్‌హట్టన్ కోర్టు ఇచ్చిన తీర్పును ట్రంప్ తప్పుపట్టారు. జ్యూరీ తీసుకున్న నిర్ణయం అవమానకరమని, నిజమైన తీర్పు నవంబర్ 5వ తేదీన జరగనున్న దేశాధ్యక్ష ఎన్నికల్లో తెలుస్తుందని ట్రంప్ అన్నారు.

# తైవాన్ స్వాతంత్ర్యం అంటే యుద్ధమే



**బీజింగ్, నేటిధాత్రి:**
'తైవాన్ స్వాతంత్ర్యం' అంటే యుద్ధమేనని చైనా మిలిటరీ హెచ్చరికలు చేసింది. తైవాన్‌లో వేర్పాటువాద కార్యకలాపాలకు మద్దతిచ్చే విదేశీ శక్తుల జోక్యాన్ని నిలువరించేందుకు కఠిన చర్యలు తీసుకొంటామని స్పష్టం చేసింది. చైనా సైన్యం అధికార ప్రతినిధి వు కియాన్ గురువారం మీడియాతో మాట్లాడుతూ చైనా పునరేకీకరణ అనేది చరిత్రలో తిరుగులేనిదని పేర్కొన్నారు. ఈనెల 20న తైవాన్ అధ్యక్షుడిగా లైచింగ్ తే ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆయన చేసిన స్వాతంత్ర్య అనుకూల ప్రసంగంపై అడిగిన ప్రశ్నకు ఈ మేరకు స్పందించారు.




# ఎండలకు వందల సంఖ్యలో మృతి

## కేంద్రం జాతీయ విపత్తుగా ప్రకటించాలన్న రాజస్థాన్ హైకోర్టు

**జైపూర్, నేటిధాత్రి:**
దేశ వ్యాప్తంగా ఎండలు మండుతున్నాయి. ఉత్తరాదిలోని పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్‌పైగా నమోదవుతున్నాయి. ఎండలకు తాళలేక వందలాది మంది మరణించారు. ఈ నేపథ్యంలో రాజస్థాన్ హైకోర్టు సుమోటోగా విచారణ చేపట్టింది. జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. రాజస్థాన్‌తోపాటు దేశంలోని పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్ దాటాయి. దీంతో ఎండలను తట్టుకోలేక వడదెబ్బ బారిన పడి వందల సంఖ్యలో ప్రజలు మరణించారు. అయితే జనాన్ని కాపాడేందుకు ప్రభుత్వ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. కాగా, రాజస్థాన్ హైకోర్టు ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించింది. ఎండలకు జనం పిట్టల్లా రాలిపోవడంపై ఆందోళన వ్యక్తం చేసింది. జస్టిస్ అనూప్ కుమార్ దాండ్ నేతృత్వంలోని సింగిల్ బెంచ్ ధర్మాసనం దీనిపై సుమోటోగా విచారణ చేపట్టింది. వరదలు, తుఫానుల మాదిరిగా వేడి, చలి గాలులను జాతీయ విపత్తుగా ప్రకటించాల్సిన సమయం ఆసన్నమైందని కోర్టు పేర్కొంది. మరోవైపు వడదెబ్బతో మరణించిన వారి కుటుంబాలకు పరిహారం అందించే చర్యలు చేపట్టాలని రాజస్థాన్ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. అలాగే 'హీట్ యాక్షన్ ప్లాన్'ను సమర్థవంతంగా అమలు చేసేందుకు తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొంది. వివిధ శాఖలతో కూడిన కమిటీలను ఏర్పాటు చేయాలని ఆ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. 'మనం వెళ్లగలిగే మరో గ్రహం లేదు. మనం ఇప్పుడు కఠిన చర్యలు తీసుకోకపోతే, మన భవిష్యత్ తరాల వృద్ధి అవకాశాలను కోల్పోతాం' అని కోర్టు వ్యాఖ్యానించింది.

# రహస్య భాగాల్లో దాచి బంగారం స్మగ్లింగ్ ఎయిర్‌హోస్టెస్ అరెస్ట్





**డేస్క్, నేటిధాత్రి:**
బంగారం స్మగ్లింగ్ చేస్తూ ఓ ఎయిర్ హోస్టెస్ అధికారుల ముందు అడ్డంగా దొరికిపోయింది. సుమారు కేజీ బంగారాన్ని రహస్య భాగాల్లో దాచుకుని తరలిస్తుండగా డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు గుర్తించి అరెస్ట్ చేశారు. డీఆర్ఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. నిందితురాలు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌కు చెందని ఎయిర్ హోస్టెస్ సురభి ఖాతున్ గా గుర్తించారు. ఈ నెల 28న మస్కట్ నుంచి కేరళ కన్నూర్‌కు వచ్చిన విమానంలో ఆమె క్రూ సిబ్బందిగా ఉన్నారు. విమానం కన్నూర్ చేరుకోగానే.. అధికారుల తనిఖీల్లో ఎయిర్‌హోస్ట్ బండారం బయటపడింది. ఆమె పురీషనాళంలో సుమారు 960 గ్రాముల బంగారాన్ని దాచిపెట్టి అక్రమంగా తరలిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ మేరకు ఆ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు డీఆర్ఐ అధికారులు తెలిపారు. అనంతరం సురభి ఖతున్‌ను మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా.. 14 రోజుల రిమాండ్ విధించినట్లు వెల్లడించారు. కాగా, సురభి ఖాతున్ బంగారాన్ని ఇలా అక్రమంగా తరలించడం ఇదేమీ తొలిసారి కాదు. గతంలోనూ చాలాసార్లు బంగారాన్ని స్మగ్లింగ్ చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది.

# కిడ్నాప్ కేసులో బాయ్‌ఫ్రెండ్ అరెస్ట్

## ఇంట్లో సూసైడ్ చేసుకున్న యువతి



**లక్నో, నేటిధాత్రి:** యువతి కిడ్నాప్ కేసులో ఆమె బాయ్‌ఫ్రెండ్‌ను పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. యువతి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేయాలని పోలీసులు భావించారు. అయితే మనస్తాపం చెందిన ఆ యువతి ఇంట్లో సూసైడ్ చేసుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని సుల్తాన్ పూర్‌లో ఈ సంఘటన జరిగింది. గ్రామంలో ఇరుగుపొరుగున నివసించే 19 ఏళ్ల యువకుడు, 17 ఏళ్ల యువతి రెండేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. వారు పెళ్లి చేసుకోవాలని భావించగా ఇరు కుటుంబాలు వ్యతిరేకించాయి. కాగా, విడిపోవాలని కుటుంబాల నుంచి ఆ జంటపై ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలో మే 13న వారిద్దరూ తమ ఇళ్ల నుంచి పారిపోయారు. ఈ విషయం తెలిసిన యువతి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో యువకుడిపై కిడ్నాప్ కేసు నమోదు చేశారు. ఐదు రోజుల తర్వాత ఆ జంట ఆచూకీని పోలీసులు గుర్తించారు. యువకుడ్ని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. యువతిని ఆమె కుటుంబానికి అప్పగించారు. మరోవైపు కిడ్నాప్ కేసులో మరునాడు యువతి స్టేట్‌మెంట్ రికార్డ్ చేయాలని పోలీసులు భావించారు. అయితే ఆ రాత్రి భోజనం తర్వాత తన రూమ్‌లోకి వెళ్లిన ఆ యువతి నుదుటపై సింధూరం పెట్టుకుంది. చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ప్రియుడి అరెస్ట్‌తో మనస్తాపం చెందిన ఆ యువతి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గంగోత్రి మార్గంలో వాహనాలపై పడ్డ బండరాళ్లు



**డేస్క్, నేటిధాత్రి:**
ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. గంగోత్రి మార్గంలోని జాతీయ రహదారిపై దబ్రానీ సమీపంలో కొండచరియలు విరిగిపడ్డాయి. భారీ బండరాళ్లు పడి పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోగా.. సుమారు ఐదుగురు గాయాలపాలయ్యారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. గంగోత్రి జాతీయ రహదారిపై దబ్రానీ సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం 12:59 గంటలకు ఈ ఘటన చోటు చేసుకుంది. భారీగా బండరాళ్లు కొండపై నుంచి జారి రోడ్డుపై పడ్డాయి . ఆ సమయంలో అటుగా వెళు_న్న వాహనాలపై రాళ్లు పడటంతో ఒకరు ప్రాణాలు కల్పోయారు. సుమారు ఐదుగురు గాయాలపాలయ్యారు. ఈ ఘటనలో ఓ బొలెరో వాహనం, బైక్, మారుతీ 800 వాహనం, ట్రక్, జేసీబీ, వాటర్ ట్యాంకర్ ధ్వంసమయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు.. ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, 108 అంబులెన్స్, రెవెన్యూ బృందం, డిజాస్టర్ క్యూఆర్‌టీ బృందాన్ని ఘటనా స్థలానికి తరలించారు. అక్కడ సహాయక చర్యలు చేపట్టారు. వాహనాల రాకపోకలను ఎక్కడికక్కడ నిలిపివేశారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఆ ప్రాంతంలో రాళ్లు పడుతుండటంతో ముందు జాగ్రత్త చర్యగా రహదారిని మూసివేశారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# ఢిల్లీ-శ్రీనగర్ విమానానికి బాంబు బెదిరింపులు




**డేస్క్, నేటిధాత్రి:**
విమానంలో బాంబు ఉందంటూ కొందరు ఆకతాయిలు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడుతున్న ఘటనలు ఇటీవలే కాలంలో ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. దీని వల్ల సిబ్బందితోపాటు, ప్రయాణికులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి. తాజాగా ఢిల్లీ నుంచి శ్రీనగర్ వెళ్తున్న విమానానికి బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం సృష్టిస్తోంది. సుమారు 177 మంది ప్రయాణికులతో విస్తారా ఎయిర్‌లైన్స్‌కు చెందిన %ఖఖ%-611 విమానం ఢిల్లీ నుంచి శ్రీనగర్ బయల్దేరింది. అయితే గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ ద్వారా విమానంలో బాంబు ఉందంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. ఫోన్ కాల్‌తో విమాన సిబ్బంది, ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. విమానం శుక్రవారం తెల్లవారుజామున 12:10 గంటల సమయంలో శ్రీనగర్ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. వెంటనే అధికారులు రంగంలోకి దిగి ప్రొటోకాల్‌ను అనుసరించి విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అయితే తనిఖీల్లో వారికి ఎలాంటి అనుమానాస్పద వస్తువూ, పేలుడు పదార్థాలు కనిపించలేదు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు విమానాశ్రయ అధికారులు తెలిపారు. ప్రయాణికులు సురక్షితంగా ఉన్నట్లు చెప్పారు. మరోవైపు బాంబు బెదిరింపు కాల్ నేపథ్యంలో శ్రీనగర్ విమానాశ్రయంలో సుమారు రెండు గంటల పాటు విమాన రాకపోకలను అధికారులు నిలిపివేశారు. ప్రస్తుతం అన్ని విమాన సర్వీసులు ప్రారంభమైనట్లు అధికారులు వెల్లడించారు.

# లాలా లజపతి రాయ్ మెడికల్ కాలేజీలో భారీ అగ్నిప్రమాదం

**డేస్క్, నేటిధాత్రి:**
ఉత్తరప్రదేశ్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది లోని లాలా లజపతి రాయ్ మెమోరియల్ మెడికల్ కాలేజీ లో శుక్రవారం ఉదయం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. పెద్ద ఎత్తు మంటలు ఎగసిపడుతుండటంతో ఆ ప్రాంతాన్ని దట్టమైన పొగ కమ్మేసింది. అప్రమత్తమైన స్థానికులు వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. సుమారు ఆరు ఫైర్ ఇంజన్లతో ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేస్తున్నారు. ఈ ప్రమాదంలో ఎవరికీ



ఎలాంటి ప్రమాదం జరగలేదని మీరట్ చీఫ్ ఫైర్ ఆఫీసర్ సంతోష్ కుమార్ తెలిపారు.




# ఆగస్టులో యూటీటీ టోర్నీ



న్యూఢిల్లీ: అల్టిమేట్ టేబుల్ టెన్నిస్(యూటీటీ) ఐదో సీజ న్ ఆగస్టులో చెన్నై వేదికగా జరుగనుంది. ఆగస్టు 22 నుంచి సెప్టెంబర్ 7వ తేదీ వరకు జరుగనున్న ఈ సీజన్‌లో రెండు కొత్త జట్లు జైపూర్ పేట్రియాట్స్, అహ్మదాబాద్ ఎస్‌జీ పైపర్స్ పోటీపడుతాయని నిర్వహకులు గురువారం పేర్కొన్నారు. 2017లో మొదలైన ఈ లీగ్‌లో ఇప్పటి వరకు నాలుగు సీజన్లు ముగిశాయి. గత సీజన్‌లో గోవా చాలెంజర్స్ విజేతగా నిలిచింది. ప్రతి జట్టులో ఇద్దరు విదేశీ ప్లేయర్లతో సహా ఆరుగురు ఉంటారు. జట్లు ఎనిమిదికి చేరుకోవడంతో రానున్న సీజన్‌లో ఫార్మాట్‌లో మార్పులు చేశారు.

# అందరి కండ్లు దాయాదుల పోరుపైనే..!



మొదటిసారి ఐసీసీ ప్రపంచకప్ టోర్నీలో ఆడే అవకాశంతో పాటు ఆతిథ్య హక్కులను పొందిన అమెరికా. దానికి ఆనుకుని ఉన్న కెనడా. పై రెండు దేశాల మాదిరిగానే సరిహద్దులు పంచుకుంటున్న దాయాదులు భారత్, పాకిస్థాన్. తమదైన రోజున సంచలనాలు నమోదుచేసేందుకు సిద్ధమైన ఐర్లాండ్. టీ20 ప్రపంచకప్‌లో భాగంగా గ్రూప్- ఏలో ఐదు జట్లు ఉన్నప్పటికీ అందరి కండ్లు జూన్ 9న జరుగబోయే దాయాదుల పోరు మీదే!

## ఉనికి చాటుకుంటే డబుల్ హ్యాపీ..

తొలిసారి ఐసీసీ ట్రోఫీ బరిలో నిలిచిన అమెరికాపై అంచనాలు లేకపోయినప్పటికీ గ్రూప్ దశలో ఒక్క విజయం నమోదు చేసినా, ప్రత్యర్థులకు కనీసం పోటీనిచ్చినా అది ఆ జట్టుతో పాటు అగ్రరాజ్యాన క్రికెట్‌కూ మంచి చేసేదే. ఇటీవలే 2-1తో బంగ్లాదేశ్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ నెగ్గడం ఆ జట్టు ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. కోరె అండర్సన్, నిసర్గ పటేల్, స్టీవెన్ టేలర్ వంటి స్టార్లు ఉన్న అమెరికా.. సొంత ప్రేక్షకుల నడుమ ప్రత్యర్థులకు పోటీనివ్వాలని తహతహలాడుతోంది.

## పోటీనిస్తారా?

2011 వన్డే వరల్డ్ కప్‌లో ఆడిన అనుభవం ఉన్న కెనడాకు ఇదే మొదటి పొట్టి ప్రపంచకప్. ఈ జట్టులోనూ 'వలస క్రికెటర్లు' లెక్కకుమించే ఉన్నారు. అదీగాక అందరూ 'థర్టీ ప్లస్' బాపతే. ప్రత్యర్థి జట్లు తమపై భారీ స్కోరు కొట్టకుండా కాపాడుకోగలిగితే అదే పదివేలు.

## సంచలనాల ఐర్లాండ్

ఏడోసారి ఈ టోర్నీలో ఆడుతున్న ఐర్లాండ్ గత కొన్నాళ్లుగా బాగా మెరుగయ్యింది. ఫ్రాంచైజీ క్రికెట్ పుణ్యమా అని ఆ జట్టు ఆటగాళ్లు లీగ్‌లలో ఇరగదీస్తున్నారు. అనుభవజ్ఞుడైన పాల్ స్టిర్లింగ్ సారథ్యంలో.. హ్యారీ టెక్టర్, లొర్కన్ టక్కర్, రాస్ అడైర్, కర్టిస్ కంఫర్ వంటి బ్యాటర్లతో ఆ జట్టు బలంగానే ఉంది. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్‌కు ఆడే జోషువా లిటిల్, మార్క్ అడైర్ ఇప్పటికే తామేమిటో నిరూపించుకున్నారు. ఏదైనా సంచలనం నమోదైతే ఐర్లాండ్.. సూపర్-8కు వచ్చినా ఆశ్చర్యపోనక్లర్లేదు.

## నిలకడలేని పాక్

అస్థిరతకు మారుపేరైన పాకిస్థాన్ మరోసారి ఐసీసీ టోర్నీలో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. 2009లో విజేతగా నిలిచిన పాక్.. వన్డే ప్రపంచకప్ తర్వాత వద్దనుకున్న బాబర్ ఆజమ్ సారథ్యంలోనే మళ్లీ బరిలోకి దిగుతోంది. భారత్‌కు వన్డే వరల్డ్ కప్ అందించిన గ్యారీ కిర్‌స్టెన్‌పై ఆ జట్టు భారీ ఆశలే పెట్టుకుంది. రిజ్వాన్, బాబర్, ఫకర్, ఇఫ్తికార్, ఇమాద్ వసీం వంటి అనుభవజ్ఞులైన బ్యాటర్లు ఉన్నా కీలక మ్యాచ్‌లలో వీళ్లు ఏ మేరకు రాణిస్తారనేదే ప్రశ్నార్థకం. పాక్ బ్యాటింగ్ కంటే బౌలింగ్ దళం దుర్భేధ్యంగా ఉంది. షహీన్ అఫ్రిది, నసీమ్ షా, హరీస్ రౌఫ్‌తో పాటు ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్‌కు తిరిగొచ్చిన మహ్మద్ అమీర్ ఆ జట్టుకు కీలకం. 2021లో సెమీస్, 2022లో ఫైనల్ చేరిన ఆ జట్టు ఈసారైనా 2009ని పునరావృతం చేయాలని భావిస్తోంది. సెమీస్ చేరడం కష్టమేమీ కాకున్నా భారత్‌తో మ్యాచ్‌లో ఎలా ఆడతారన్నది కీలకం.

## 11 ఏండ్ల కరువును పారదోలేనా?

ఈ గ్రూప్‌తో పాటు టోర్నీలోనూ 'టైటిల్ ఫేవరేట్'గా ఉన్న భారత క్రికెట్ జట్టు.. 11 ఏండ్ల ఐసీసీ ట్రోఫీ కరువును పారదోలేందుకు మరో అవకాశం. 2022 టీ20 ప్రపంచకప్‌లో సెమీస్ ఓటమి, 2023 వన్డే వరల్డ్ కప్‌లో ఫైనల్ పరాభవాన్ని మరిచిపోయి ఈ ఏడాది కప్పుకొట్టాలనే లక్ష్యంతో భారత్ బరిలోకి దిగుతోంది. ఏదైనా 'మహాద్భుతం' జరిగితే తప్ప టీమ్‌ఇండియా సెమీస్ బెర్తు దాదాపు ఖాయమైనట్టే. అనుభవజులు, యువకులతో కలగలిసిన 'మెన్ ఇన్ బ్లూ'కు గ్రూప్-ఏలో అంతో ఇంతో పోటీనిచ్చే జట్టు ఏదైనా ఉందంటే అది బాబర్ సేన మాత్రమే. ఐసీసీ టోర్నీలలో పాక్‌పై భారత్‌కు మంచి రికార్డు ఉండటం మనకు కలిసొచ్చేదే అయినప్పటికీ బంతిని రెండువైపులా స్వింగ్ చేసే అమిర్, అఫ్రిది, నసీమ్ వంటి పేసర్లు ఉండటం మన బ్యాటర్లకు సవాలే. రోహిత్, కోహ్లీ, జైస్వాల్, సూర్యకుమార్, పంత్, శివమ్ దూబే వంటి బ్యాటర్లు.. చాహల్, కుల్దీప్ రూపంలో బంతిని గింగిరాలు తిప్పే స్పిన్నర్లు.. జడేజా, హార్దిక్ పాండ్యా ఆల్‌రౌండర్లు భారత్ సొంతం. పేసర్లలో బుమ్రాకు తోడుగా అర్ష్‌దీప్, సిరాజ్ రాణిస్తే రోహిత్ సేనకు ఫైనల్ చేరడం పెద్ద కష్టమేమీ కాదు.



# క్వార్టర్స్‌లో రతికా సీలన్

హాంకాంగ్: భారత యువ టీటీ ప్లేయర్ రతికా సీలన్ హాంకాంగ్ వేదికగా జరుగుతున్న పీఎస్ఎ చాలెంజ్ కప్‌లో క్వార్టర్స్‌కు చేరింది. రెండో రౌండ్‌లో ఆరో సీడ్ రతికా 3-2 (4-11, 5-11, 11-4, 11-4, 11-7)తో హాంకాంగ్ కే చెందిన క హువెన్ లియోంగ్‌ను ఓడించింది. తమిళనాడుకు చెందిన రతికా.. క్వార్టర్స్‌లో మలేషియా ప్యాడ్లర్ సెహ్వేత్రతో తలపడనుంది.

# అమెరికా ఫ్లైట్ ఎక్కిన విరాట్ కోహ్లీ..

▸▸రేపటి నుంచే టీ20 ప్రపంకప్ షురూ



ఐపీఎల్ 2024 ముగిసిందో లేదో.. మరో మెగా క్రికెట్ టోర్నీ అభిమానులను అలరించేందుకు సిద్ధమైంది. టీ 20 వరల్డ్ కప్ 2024 (%u20 ఔశీతీశ్రీఎ జబజూ% 2024) రేపటి నుంచి ప్రారంభం కాబోతున్న విషయం తెలిసిందే. జూన్ 1న ఆరంభ వేడుకలతో వరల్డ్ కప్ టోర్నీ షురూ కానుంది. దీంతో ఇప్పటికే అన్ని జట్లు టీ20 సమరానికి సిద్ధమయ్యాయి. ఇక టీమ్ ఇండియా గత వారమే అమెరికా చేరుకుంది. హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్‌తోపాటు కెప్టెన్ రోహిత్ శర్మ, రిషభ్ పంత్, శివం దూబే, కుల్దీప్ యాదవ్, సిరాజ్‌లు న్యూయార్క్ చేరుకున్నారు. అయితే స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మాత్రం వెళ్లలేదు. దీంతో అతడు జూన్ 1 న బంగ్లాదేశ్‌తో జరగనున్న వామప్ మ్యాచ్‌కు దూరం కానున్నాడంటూ వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో తాజాగా టీ20 కోసం విరాట్ అమెరికా ఫ్లైట్ ఎక్కేశాడు. గురువారం సాయంత్రం ముంబై ఎయిర్‌పోర్ట్ లో కోహ్లీ దర్శనమిచ్చాడు. కోహ్లీని చూసిన అభిమానులు అతడిని చుట్టుముట్టి ఫొటోలు, ఆటోగ్రాఫ్‌ల కోసం ఎగబడ్డారు. కోహ్లీ ఎయిర్‌పోర్ట్‌లో ఉన్న ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. అయితే, జూన్1 న జరిగే వామప్ మ్యాచ్‌లో కోహ్లీ ఆడతాడో లేదో అన్నదానిపై క్లారిటీ లేదు.

**టీ20 ప్రపంకచ్‌కు భారత స్క్వాడ్** రోహిత్ శర్మ(కెప్టెన్), యశస్వీ జైస్వాల్, సూర్యకుమార్ యాదవ్, విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్(వికెట్ కీపర్), సంజూ శాంసన్(వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, శివం దూబే, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, యజ్వేంద్ర చాహల్, అర్ష్‌దీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, సిరాజ్.

# ఏడాదిలో ఐపీఎల్ మెగా వేలం.. ఆ నియమం ఉంటుందా..?

ఇండియన్ ప్రీమియర్ లీగ్ పదిహేడో సీజన్ ముగియడంతో అన్ని ఫ్రాంచైజీలు మెగా వేలం పై దృష్టి పెట్టాయి. ప్రతి మూడేండ్లకు ఓసారి జరిగే మెగా ఆక్షన్ 2025లో జరుగనుంది. దాంతో, ఎవరిని వదిలేయాలి? ఎవరెవరిని అట్టిపెట్టుకోవాలి? అనే దానిపై ఫ్రాంచైజీలు భారీ కసరత్తులు చేస్తున్నాయి. అంతేకాదు రాబోయే వేలంలో 3 ం 1 నియమాన్ని ఎత్తేస్తారా? ఉంచుతారా? అనే విషయమై సర్వత్రా చర్చ నడుస్తోంది. అయితే.. బీసీసీఐ మాత్రం ఈ రూల్‌ను అలానే కొనసాగించాలని భావిస్తోందని సమాచారం. 3 ప్లస్ 1 నియమం ప్రకారం ప్రస్తుతం ఉన్న స్క్వాడ్‌లోని కనీసం ముగ్గురు ఆటగాళ్లను ప్రతి ఫ్రాంచైజీ అట్టిపెట్టుకోవచ్చు. 'రైట్ టు మ్యాచ్' పద్ధతిన మరొక ఆటగాడిని రిటైన్ చేసుకోవచ్చు. అందుకోసం ఇతర ఫ్రాంచైజీలు అతడి కోసం వేసిన అత్యధిక బిడ్ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది. ఈసారి మెగా వేలంలో అన్ని జట్లు కనీసం ఆరుగురు నుంచి ఎనిమిది మంది ఆటగాళ్లను అట్టిపెట్టుకునే చాన్స్ ఉందని ఐపీఎల్ పాలకమండలిలోని సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. అయితే.. రిటెన్షన్ రూల్ కొనసాగింపుపై బీసీసీఐ అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. వివాదాస్పదంగా మారిన 'ఇంప్యాక్ట్ ప్లేయర్'నిబంధనను ఉంచుతారా? రద్దు చేస్తారా? అనే అంశంపై కూడా జై షా బృందం తమ అభిప్రాయాన్ని మీడియాకు వెల్లడించనుంది. **మల్లికకు చాన్స్ ఇస్తారా?** ఐపీఎల్ చరిత్రలో తొలిసారి మహిళా ఆక్షనీర్ వేలం ప్రక్రియను నిర్వహించారు. 17వ సీజన్ మినీ వేలాన్ని మల్లికా సాగర్ సజావుగా నడిపి అందరి ప్రశంసలు అందుకున్నారు. దాంతో, 2025లో జరిగే మెగా ఆక్షన్ బాధ్యతను ఆమెకే అప్పగిస్తారా? లేదా అనేది తెలియాల్సి ఉంది. పదిహేడో సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ చాంపియన్‌గా నిలిచింది. ఏకపక్షంగా సాగిన టైటిల్ పోరులో సన్‌రైజర్స్ హైదరాబాద్ ను చిత్తు చేసి మూడో టైటిల్ సొంతం చేసుకుంది.







# గుదిబండ పథకాలను సమీక్షించాలి

## ఆర్థికంగా దెబ్బతీస్తున్న వాటిని సంస్కరించాలి



**హైదరాబాద్,నేటిధాత్రి:**
ఆర్థికంగా రాష్ట్రం దివాళా తీసిన క్రమంలో ఇప్పటికే జీతాలకు, పెన్షన్లకు కష్టంగా మారింది. పథకాల అమలు కూడా భారంగా మారబోతున్నది. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెటీలు కూడా ఆర్థికంగా ఇరుకున పెట్టేవే. ఈ క్రమంలో దుబారా పథకాలను పక్కన పెట్టే నిర్ణయాలను రేవంత్ సర్కార్ తీసుకోవాలి. ఈ క్రమంలో పథకాలను సమీక్షించుకుని కఠిన నిర్ణయాలతో ముందుకు సాగాలి. ప్రధానంగా జిల్లాల విభజన, కొత్త జిల్లాల ఏర్పాటు ఆర్థికంగా భారంగా మారింది. అలాగే అడ్డదిడ్డంగ ఆమారింది. 10 జిల్లాలు ఉన్న తెలంగాణను పాలనా వికేంద్రీకరణలో భాగంగా 33 జిల్లాలో చేశారు. దేశంలో ఇంతటి అరుదైన నిర్ణయం తెలంగాణలో మాత్రమే జరిగింది. ఆశలను కల్పించడం వేరు.. వాటిని సాకారం చేయడం వేరు. తెలంగాణ కలను సాకారం అయిన సందర్భంలో జిల్లాల విభజన అన్నది పద్ధతి ప్రకారం జరగలేదు.ఇలా అనేక విషయాలను సమీక్షించుకుంటే తప్ప ముందుకు సాగడం కష్టం. ఒక్కో మెట్టు ఎక్కుతూ ఒక్కో హామీని సాకారం చేసే దిశగా అడుగులు వేస్తూనే, ఆర్థికంగా నిలదొక్కుకోగలగాలి. ప్రజలు భాగస్వాములైతే తెలంగాణ పురోభివృద్ధి లో కీలకం కానుంది. ఇక మరో విశేషమేమంటే సమైక్య రాష్ట్రం అవసరాలకు అనుగుణంగా రూపొందించిన అనేక పథకాలను, చట్టలాను మార్పు చేసుకుంటే తెలంగాణ అస్తిత్వానికి అనుగుణంగా సాగగలదు. పేదలు కూడా గౌరవంగా బతికేలా అందరికీ ఇళ్లు కట్టించే ఆలోచన మంచిదే. అయితే ప్రజలు స్వయం సమృద్ధితో ఎదిగిలే పథకాలు రూపొందించాలి. రెండు పడకగదుల ఇళ్లు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మందిలో కొత్త ఆశలు చిగురింపజేశాయి. అయితే అది సాకారం కాలేదు. ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లు అలా కాకుండా చూసుకోవాలి. ఇదే సందర్భంలో గత తొమ్మిదిన్నరేళ్లలో తీసుకున్న నిర్ణయాలను సమీక్షించుకునే తరుణం ఇది. అనేక పథకాలు గుదిబండగా ఉన్నాయి. ఆర్థికంగా దెబ్బ తీస్తున్న పథకాలను సమీక్షించుకోవాలి. లేకుంటా ఖజానాపై తీవ్ర ప్రభావం పడనుంది. అలాగే దండగ మారి పథకాలను సమీక్షించుకోవాలి. కిలో రూపాయి బియ్యం పథకం తక్షణం సవరించాలి. కొత్త కార్డుఉల ఇచ్చే ముందు పాతకార్డుల్లో ఎంతమంది అర్హులో తేల్చాలి. అలాగే కిలో బియ్యం పథకాన్ని సమీక్షించి కనీసం కిలో ఐదుతో ప్రారంభించాలి. అలాగే రైతుబంధునుంచి అనర్హులను కూడా తొలగించాలి. పెన్షన్ స్కీమ్‌ను 60 ఏళ్లనుంచే మొదలు పెట్టేలా కొనసాగించాలి. అందులోనూ అనర్హులను గుర్తించే ప్రక్రియ చేపట్టాలి. లేకుంటే ఇవన్నీ కూడా ఖజానాపై తీవ్ర ప్రభావం చూపుతాయి. పేదలకు ఉచిత విద్యను అందించే క్రమంలో ఆరోగ్యశ్రీ ని అందుబాటులోకి తేవడం మంచిదే అయినా..క్షేత్రస్థాయిలో ఆస్పత్రులను కూడా బలోపేతం చేయాలి. గతంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పునరుద్దరించి పటిష్టం చేయాలి. చేపట్టిన పనిని చివరి వరకు వదలకుండా చేసే ధైర్యం, స్థయిర్యం ఉన్న సిఎంగా రేవంత్ పేరు తెచ్చు కోవాలి. ఆర్థిక సంస్కరణల్లోనూ ముందుండాలి. ఈ సారి కూడా రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి వచ్చింది. అందుకు తగ్గట్టుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయితే పంటల కొనుగోళ్లలో జాప్యం కారణంగా రైతులు నష్టపోతున్నారు. ఇవన్నీ సమీక్షించుకుంటేనే ప్రజలకు మేలు చేసిన వారు అవుతారు. విత్తనాల కోసం పోరాడుతున్న వారికి స్వాంతన కలిగేలా తక్షణ చర్యలకు దిగాలి.

# అభివృద్ధే మా సమాధానం



- దశాబ్ది ఉత్సవాల్లో అభివృద్ధిని గమనించండి
- విమర్శలు చేసే వాళ్లు ఇతర రాష్ట్రాల్లో అభివృద్ధి చూపాలి
- కాంగ్రెస్, బిజెపిల తీరుపై మండిపడ్డ వేముల

**నిజామాబాద్,నేటిధాత్రి:**
నిజామాబాద్ లాంటి పట్టణంలో ఐటి సెంటర్‌తో పాటు, పరిశ్రమలకు అవకాశం ఏర్పడింది కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వం వల్లనే అని మాజీ మంత్రి వేముల ప్రశాంత రెడ్డి అన్నారు. భారీ పరిశ్రమలొచ్చి లక్షలాది మందికి ఉద్యోగాలు వచ్చాయని, పల్లె, పట్టణాలు ప్రగతి సాధించాయని అన్నారు. దశాబ్ది ఉత్సవాల వేళ తెలంగాణ ఏం సాధించిందో అని అడిగే వారికి అభివృద్ధితో సమాధానం చెబుతామని అన్నారు. తమను విమర్శిస్తున్న వారు తాముచేసిన అభివృద్ధిని కూడా ప్రస్తావించాలని అన్నారు. దండుగన్న వ్యవసాయం పండుగైందని నిరూపించామని వివరించారు. తెలంగాణలో ధాన్యం దిగుబడులు పెరగడానికి కెసిఆర్ తీసుకున్న నిర్ణయాలే కారణమని అన్నారు. ఈ ఎన్నికల ఫలితాల్లో హంగ్ ఏర్పడాలని కోరుకుంటున్నామని, బిఆర్ఎస్ నిర్ణయాత్మక పాత్ర పోషించాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు. ఎంపి ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటబోతున్నది చెప్పారు.కేసీఆర్ ప్రధానమంత్రి కావలన్నదే ప్రజల ఆకాంక్ష అని వెల్లడించారు. అప్పుడే ఆయన సారథ్యంలోనే అన్ని రాష్ట్రాల్లో తెలంగాణలో అనుసరించిన పథకాలు
అమలవుతాయన్నారు. కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు. తాము చేసిన అభివృద్ధిని కొనసాగిస్తే సమస్యలు రావని అననారు. బిజెపి పాలనలో ఉన్న రాష్ట్రాల్లో ఒక్కటంటే ఒక్క అభివృద్ధి పథకం చూపాలన్నారు. సంపద పెంచడం, పేదలకు పంచడమే కేసీఆర్‌కు మాత్రమే చేసి చూపారని అన్నారు. దేశాన్ని అధోగతి పాలు చేస్తున్న మోదీకి అభివృద్ధి గురించి ఏం తెలుసని అన్నారు. సొమ్ము రాష్ట్రాలది, సోకు మోదీది అన్నట్లుగా మారిందన్నారు. పిల్లలు తాగే పాలపైనా జీఎస్టీ విధించిన ఘనుడు మోదీ. ఈ ఎన్నికల్లోనూ చెడుపై మళ్లీ మంచే గెలవాలి. బిఆర్ఎస్ గెలుపే తెలంగాణకు నిజమైన పండుగ కావాలన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత రైతులకు 24 గంటల ఉచిత కరెంటొచ్చిందని, ఇంటింటికీ నల్లాల ద్వారా మిషన్ భగీరథ నీళ్లొచ్చాయని అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు బాగుపడ్డాయని, ఆ చెరువుల్లో చేపలు పెరుగుతూ మత్స్యకారుల జీవితాల్లో వెలుగొచ్చిందని, గొర్రెల సంపదతో గొల్లకురుమల వాకిళ్లు కళకళలాడాయని వివరించారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా పేదింటి ఆడపిల్లల పెండ్లిళ్లు జరిగాయని తెలిపారు. ఎంపీ అర్వింద్ జిల్లాకు పట్టిన చీడ అని, కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణ అభివృద్ధిని పట్టించుకోకుండా విమర్శలు చేయడం పనిగా పెట్టుకున్నారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలపై చర్చకు తాము సిద్ధమని అన్నారు. కెసిఆర్ మాత్రమే రాష్ట్రానికి, దేశానికి దిశా నిర్దేశం చేయగల నాయకుడని అన్నారు.

# ఎసిబి వలలో లంచావతారులు

- నలుగురు నీటిపారుదలవాఖ అధికారుల అరెస్ట
- ఓ అధికారం కోసం రాత్రంతా గాలించి పట్టివేత



**హైదరాబాద్,నేటిధాత్రి:**
నీటిపారుదల శాఖలో నలుగురు అధికారులు అవినీతి నిరోధక శాఖకు పట్టుబడ్డారు. ఓ దస్త్రం ఆమోదానికి సంబంధించి రంగారెడ్డి జిల్లా ఎస్‌ఈ కార్యాలయంలో రూ.లక్ష లంచం తీసుకుంటుండగా రంగారెడ్డి జిల్లా ఈఈ భన్సీలాల్, ఏఈలు కార్తీక్, నిఖేశ్‌లను అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇదే సమయంలో లంచం డిమాండ్‌కు సంబంధించి కీలక అధికారి ఒకరు త్రుటిలో తప్పించు కోవడంతో అర్ధరాత్రి వరకు హైడ్రామా కొనసాగింది. ఆయన్ని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించిన అధికారులు పొద్దుపోయే వరకు సోదాలు కొనసాగించారు. సుమారు 4 గంటలు శ్రమించి నాలుగో వ్యక్తిని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. నలుగురిని అదుపులోకి తీసుకుని నాంపల్లి ఏసీబీ కార్యాలయానికి తరలించారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం... నీటిపారుదల శాఖ రంగారెడ్డి జిల్లా ఎస్‌ఈ కార్యాలయం అధికారుల్ని ఓ దస్త్రం ఆమోదం కోసం ఓ వ్యక్తి ఆశ్రయించారు. ఇక్కడే ఈఈగా పనిచేస్తున్న భన్సీలాల్, ఏఈలు కార్తీక్, నిఖేశ్ ముగ్గురూ రూ. 2.5 లక్షలు లంచం ఇస్తే ఆమోదిస్తామని డిమాండ్ చేసినట్లు తెలిసింది. అంగీకరించిన వ్యక్తి తొలుత రూ. 1.5 లక్షలు ముట్టజెప్పారు. ఇంకో రూ.లక్ష ఇవ్వాల్సి ఉంది. దీన్ని గురువారం సాయంత్రం ఈఈ కార్యాలయంలోనే తీసుకుంటామని అధికారులు చెప్పారు. ఈలోపు బాధితుడు ఏసీబీకి ఫిర్యాదు చేయడంతో వారు నిఘా పెట్టారు. నీటిపారుదల శాఖ అధికారులు రాత్రి 8 గంటల సమయంలో రూ.లక్ష లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఇదే సమయంలో లంచం తీసుకోవడంలో కీలకపాత్ర పోషించిన అధికారి అప్పుడే అక్కడి నుంచి వెళ్లిపోయారు. సుమారు 4 గంటల పాటు ఆయన ఆచూకీ కోసం శ్రమించిన ఏసీబీ అధికారులు ఎట్టకేలకు పట్టుకున్నారు. అలాగే నాంపల్లిలోని నీటిపారుదల శాఖలో ఏసీబీ సోదాలు ముగిశాయి. నలుగురు నిందితులను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వారిని నాంపల్లి ఏసీబీ కార్యాలయానికి తరలించారు. నాంపల్లిలోని రెడ్‌హిల్స్ ఉన్న నీటిపా రుదల శాఖ ఆఫీసులో గురువారం రాత్రి ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో రంగారెడ్డి జిల్లా ఈఈ భన్సీలాల్, ఏఈలు కార్తీక్, నికేశ్‌లు లంచం తీసుకుంటుంగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అదే సమయంలో లంచం డిమాండ్‌కు సంబంధించిన కీలక అధికారి పరారీ కావడంతో అర్ధరాత్రి వరకు హైడ్రామా కొనసాగుతున్నది. రాత్రి నాలుగు గంటలపాటు శ్రమించి నాలుగో వ్యక్తిని అధికారులు పట్టుకున్నారు.

# సర్వాంగ సుందరంగా ట్యాంక్‌బండ్

## దశాబ్ది ఉత్సవాల కోసం మెరుగులు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ పరిసరాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఆ ప్రాంతాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలు, పూల మొక్కలతో అలంకరిస్తున్నారు. జూన్ 2న ఉదయం సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో జాతీయ జెండా ఆవిష్కరణ, ఇతర కార్యక్రమాలు ఉంటాయి. సాయంత్రం ట్యాంక్‌బండ్‌పై దశాబ్ది అవతరణ దినోత్సవాలు వైభవంగా నిర్వహిస్తారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు హాజరవుతారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా ప్రత్యేక అతిథిగా వస్తున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన కళాబృందాలతో ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు. గ్రామీణ కళారూపాలతో ప్రదర్శనలు ఇవ్వనున్నారు. ప్రధాన వేదికపై పలు శాస్త్రీయ, జానపద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. రాష్ట్ర అధికారిక గీతం 'జయజయహే తెలంగాణ'పై పోలీసు సిబ్బంది ప్రదర్శన చేపడతారు. ఉత్సవాలకు పెద్దఎత్తున ప్రజలు హాజరయ్యే అవకాశం ఉండటంతో భద్రత, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ క్రతువులో రహదారులు, భవనాలు, బల్దియా, హెచ్ఎండీఏ, జలమండలి, విద్యుత్తు, పర్యాటక, సమాచార, అగ్నిమాపక, పోలీసు తదితర శాఖలు నిమగ్నమయ్యాయి. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక మెడికల్ క్యాంపులు అందుబాటులో ఉంటాయి.

# చరిత్ర ఆనవాళ్లను తుడిచివేయాలనేది మంచిది కాదు

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రాజముద్ర నుండి కాకతీయ కళా తోరణాన్ని తొలగించడం చాలా బాధాకరం:ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**ఖమ్మం,నేటిధాత్రి:**
ఇప్పటికే మన చరిత్ర మరుగున పడుతుంది అనే దానిని ఇంకా కనుమరుగు చేయాలి అనుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సరికాదు.. గత 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో తెలంగాణ ఖ్యాతిని ఖండంతరాలు దాటించారు.. ఇలాంటి చరిత్ర ఆనవాలను తుడిచివేయాలనేది మంచిది కాదని కాకతీయులు అనుసరించిన పాలన విధానం గొలుసుకట్టు చెరువులు , ప్రతి గ్రామంలో దేవాలయాలు నిర్మించడం , వారు గ్రామాలలో అభివృద్ధి చేసి వ్యవసాయ విధానం పైనా వారు అందించిన సుపరిపాలన ఆదర్శనీయయని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు.
ప్రపంచ దేశాలు తమ యొక్క చరిత్రని వెలికితీయడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తుంటే మనం మాత్రం ఉన్న చరిత్రని కనపడకుండా చేస్తున్నాం మన కాకతీయ చరిత్ర గురించి ఇతర రాష్ట్రాలు , ఇతర దేశాలు గొప్పగా చెప్పుకుంటుంటే మనం మాత్రం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఇటలీ యాత్రికుడు అయిన మార్కోపోలో మన కాకతీయ పాలన గురించి తన గ్రంథంలో పొందుపరిచిన చరిత్ర మనది అలాంటి చరిత్రని కాంగ్రెస్ ప్రభుత్వం అణచివేయడం చాల బాధాకరం ఇది ఓరుగల్లు ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా లోగో మార్పు చేయడం తెలంగాణ ఉద్యమనేతగా ఖండిస్తున్నాను ఇది చాలా బాధాకరం....ఈ విధమైన ఆత్మగౌరవానికి సంబంధించిన అనైతిక చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ.. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఖండించారు

# తెలంగాణ తేజం పాట ఆవిష్కరణ

**హైదరాబాద్,నేటిధాత్రి:**
జబర్దస్త్ ఫేమ్, నటుడు రాకింగ్ రాకేశ్ హీరోగా తెరకెక్కిన కేసీఆర్ ( కేశవ చంద్ర రమావత్ ) సినిమాలోని తెలంగాణ తేజం పాటను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆవిష్కరించారు. హైదరాబాద్ నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి సినిమా హీరో, నిర్మాత రాకింగ్ రాకేశ్ శుక్రవారం వెళ్లి ఆయన్ను కలుసుకున్నారు. రాకింగ్ రాకేశ్‌తోపాటు, మ్యూజిక్ డైరెక్టర్ చరణ్ అర్జున్, జోర్దార్ సుజాత, సింగర్లు విహ, గీత, రచయిత సంజయ్ మహేశ్‌లు కేసీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా తెలుగు తేజం పాటను కేసీఆర్ ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు దామోదర్‌రావు, బీఆర్ఎస్ నేతలు బోయిన్‌పల్లి వినోద్ కుమార్, సంతోశ్ కుమార్, మధుసుధనచారి, దేశపతి శ్రీనివాస్, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్పత్రులను నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్

- క్యాంటీన్ బిల్లులు 20 కోట్ల వరకు చెల్లించాలి
- మాజీమంత్రి హరీష్ రావు డిమాండ్

**హైదరాబాద్,నేటిధాత్రి:**
ప్రభుత్వ ఆస్పత్రులను కాంగ్రెస్ నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆస్పత్రి క్యాంటీన్లకు బిల్లులను చెల్లించకుండా పెండింగ్‌లో ఉంచిందని తెలిపారు. రూ.20 కోట్ల బిల్లులు చెల్లించకపోవడంతో రోగులు, వైద్యులు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణలోని ప్రభుత్వ దవాఖానాల్లో రోగులు, డ్యూటీ డాక్టర్లకు ఆహారం సరఫరా చేస్తున్న డైట్ క్యాంటీన్లకు రాష్ట్ర ప్రభుత్వం కొద్దిరోజులుగా బిల్లులు చెల్లించడం లేదు. దీంతో డైట్ క్యాంటీన్ సప్లై చేస్తున్న వారి బకాయిలు రూ.20 కోట్లకు చేరుకుంది. కొంతకాలంగా బిల్లులు రాకపోవడంతో పాటు సరుకుల ధరలు పెరగడంతో క్యాంటీన్లకు ఆహారం సరఫరా చేయడం తమకు ఇబ్బంది కలుగుతుందని గాంధీ, ఉస్మానియా, పెట్లబుర్జు, సంగారెడ్డి, వరంగల్ ఎంజీఎం ఆస్పత్రులకు ఆహారం సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, డీఎంఈ డాక్టర్ ఎన్.వాణి, వైద్య శాఖ కమిషనర్‌ను గురువారం కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ క్రమంలోనే మాజీ మంత్రి హరీశ్‌రావు ట్విట్టర్ (ఎక్స్ ) వేదికగా స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వమే తక్షణమే స్పందించి పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు క్యాంటీన్ కాంట్రాక్టర్లు పడుతున్న ఇబ్బందులకు సంబంధించి టైమ్స్ న్యూస్ నెట్‌వర్క్‌లో ప్రచురితమైన ఒక వార్తకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌ను షేర్ చేశారు.

# దానాపూర్‌లో ఉద్రికత్త

**కుమ్రంభీం ఆసిఫాబాద్ ,నేటిధాత్రి:**
కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ మండలం దానాపూర్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అటవీశాఖ అధికారులు, పోడు రైతుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. దానాపూర్ గ్రామ పరిధిలో తరతరాలుగా తమ సాగు చేసుకుంటున్న భూముల్లో సర్వేలు నిర్వహించడానికి వచ్చిన అటవీశాఖ అధికారులను పోడు రైతులు అడ్డుకున్నారు. ఈ గ్రామం పరిధిలో దాదాపు 160 ఎకరాల భూమిని ఈ గ్రామానికి చెందిన దాదాపు 60 కుటుంబాల రైతులు సాగు చేసుకుంటున్నారు. ఈ భూములను స్వాధీనం చేసుకునేందుకు అటవీశాఖ అధికారులు శుక్రవారం దానాపూర్ వెళ్లగా గ్రామస్తులు వారిని అడ్డుకోవడంతో అటవీ అధికారులు వెనుతిరిగారు.

# ప్రజలకు 200 కోట్ల కుచ్చుటోపీ

- కో ఆపరేటివ్ బ్యాక్ జిఎం నిమ్మగడ్డ వాణిబాల అరెస్ట్
- భర్త నేతాజీ, కుమారుడు శ్రీహర్ష కూడా అరెస్ట్

**హైదరాబాద్,నేటిధాత్రి:**
డిపాజిట్ల పేరుతో రూ.200 కోట్లకు కుచ్చుటోపి పెట్టిన కేసులో ప్రధాన నిందితురాలు తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ బ్యాంక్ జనరల్ మేనేజర్ నిమ్మగడ్డ వాణిబాలను హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఆమె భర్త మెకా నేతాజీ తో పాటు అతని కుమారుడు శ్రీ హర్షను కూడా అరెస్ట్ చేశారు. తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ బ్యాంకులో పనిచేసే 140 మంది ఉద్యోగులను వాణి బాల మోసం చేశారు. ఆమె మాటలు నమ్మిన ఉద్యోగులు 26 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టారు. ఈ డబ్బు మొత్తాన్ని వాణి బాలకు చెందిన ప్రియాంక ఎంటర్ ప్రైజెస్‌లో డిపాజిట్ చేశారు. శ్రీ ప్రియాంక ఎంటర్ ప్రైజెస్ పేరుతో అబిడ్స్‌లోని తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ బ్యాంక్ జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న నిమ్మగడ్డ వాణి బాల సుమారు 532 మంది నుంచి డిపాజిట్లు వసూలు చేశారు. ఆమె భర్త మేక నేతాజీ, కొడుకు మేక శ్రీహర్షలు డిపాజిట్ల సేకరణ చేశారు. నెలకు 24 శాతం రిటర్న్ ఇస్తామని నమ్మబలికారు. మొత్తం 532 మంది నుంచి డిపాజిట్లు వసూలు చేసి ఆ డబ్బులు తీసుకొని పరార్ అయ్యారు. దీంతో వాణి బాలను ఉద్యోగం నుంచి సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. విషయం బయట పడడంతో బాధితులు తమకు న్యాయం చేయాలని కోరుతూ సీసీస్ పోలీసులను ఆశ్రయించారు. దీంతో వాణి బాల చిట్ ఫండ్ కంపెనీ, శ్రీ ప్రియాంక ఎంటర్ ప్రైజెస్‌పై పోలీసులు కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేపట్టారు. సుమారు రూ. 200 కోట్ల స్కావ్ం జరిగినట్లు గుర్తించారు. ప్రధాన నిందితురాలు నిమ్మగడ్డ వాణిబాలతో పాటు ఆమె భర్త, కొడుకును అరెస్ట్ చేశారు.

# గ్రూప్-1 ప్రిలిమ్స్ వాయిదా వేయాలి

**హైదరాబాద్,నేటిధాత్రి:**
జూన్ 9న జరుగబోయే గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను వాయిదా వేయాలని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. అదే రోజున ఇంటెలిజెన్స్ బ్యూరో పరీక్ష కూడా ఉందన్నారు. చాలా మంది నిరుద్యోగులు ఐబీ పరీక్ష రాస్తారని, ఎన్నికల వల్ల ప్రభుత్వ ఉద్యోగులు గ్రూప్-1 సన్నద్ధం కాలేదన్నారు. ఈ నేపథ్యంలో పరీక్ష వాయిదా వేసి నెల రోజులు సమయం ఇస్తే బాగా ప్రిపేర్ అవుతారని చెప్పారు.
కాగా, గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను జూన్ 9వ తేదీ నే నిర్వహించడానికి టీజీపీఎస్సీ ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నది. జూన్ ఒకటో తేదీ మధ్యాహ్నం నుంచి హాల్ టికెట్లు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని, అభ్యర్థులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని టీజీపీఎస్సీ పేర్కొంది. జూన్ 9న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష జరుగనున్న విషయం తెలిసిందే. పరీక్ష కోసం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ అన్ని ఏర్పాట్లు చేస్తున్నది. రాష్ట్రంలోని 563 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 23 నుంచి మార్చి 16 వరకు దరఖాస్తులు స్వీకరించారు. జూన్ 9న ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహిస్తున్నది. జూన్ ఒకటి నుంచి టీజీసీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ %ంజూం౨.స్త్రశీజ.ఱఅ% లో హాల్ టికెట్లు అందుబాటులో ఉంటాయని పేర్కొంది. అక్టోబర్ 21 నుంచి మెయిన్స్ పరీక్షలను నిర్వహించనున్నది.

# కేసీఆర్‌పై దుష్ప్రచారం

**హైదరాబాద్,నేటిధాత్రి:**
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై దుష్ప్రచారం చేస్తూ ప్రసారం చేసిన ఓ వార్త ఛానల్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలనిమాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇటీవల లిక్కర్ స్కాంకు సంబంధించిన వార్తలు ప్రచారం చేస్తూ కేసీఆర్ ఇమేజ్‌ను డ్యామేజ్ చేసేలా పలు ఛానల్స్ కథనాలను ప్రసారం చేశాయని అన్నారు. మీడియా ఎలాంటి నిర్ధారణ లేకుండా గొప్ప నాయకుడిపై అసత్యాలతో కూడిన వార్త కథనాలను ప్రచారం చేయడం సరికాదని అన్నారు. ఇకనైనా మీడియా నిర్ధారణ చేసుకొని వార్త



కథనాలు ప్రసారం చేయాలని బాల్క సుమన్ విజ్ఞప్తి చేశారు. కాగా.. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబీ) కేంద్రంగా సాగిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో తొలిసారి మాజీ సీఎం, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ పేరు వెలుగులోకి వచ్చింది. కేసీఆర్, ఆయన కుటుంబసభ్యులు, పార్టీలో ఆయన సన్నిహితుల వ్యవహారాలను చక్కబెట్టేందుకే తామంతా కలిసి పనిచేశామని టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ (ఓఎస్డీ) రాధాకిషన్‌రావు పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో తెలిపారు.

# రాష్ట్ర చిహ్నం జోలికి పోకుండా.. అభివృద్ధిపై దృష్టి పెట్టాలి..

**హైదరబాద్,నేటిధాత్రి:**
జయ జయహే తెలంగాణను రాష్ట్ర గీతంగా రూపొందించడం అభినందనీయమని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. అయితే రాష్ట్ర చిహ్నం మార్చకపోవడమే మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర చిహ్నం జోలికి వెళ్లకుండా.. రాష్ట్ర అభివృద్ధిపై దృష్టిపెట్టాలని సూచించారు. హైదరాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో సీపీఐ నారాయణ మాట్లాడుతూ.. రాష్ట్ర గీతం కంపోజ్ చేయానికి కీరవాణిని మ్యూజిక్ డైరెక్టర్‌గా పెడితే తప్పేంటని ప్రశ్నించారు. కళలకు ప్రాంతీయ భేదాలు ఉండవని.. హద్దులు గీయడం సరికాదని అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీ ధ్యానం చేయడమంటే కన్యాకుమారిని కలుషితం చేయడమే అని విమర్శించారు.
ఏపీ పాలిటిక్స్‌పై కూడా సీపీఐ నారాయణ స్పందించారు. ఏపీలో వైసీపీ గెలిచే అవకాశాలు లేవని జోస్యం చెప్పారు. కావాలనే విశాఖలో ప్రమాణస్వీకారం అంటూ వైసీపీ నేతలు హడావుడి చేస్తున్నారని అన్నారు. కౌంటింగ్ గురించి కూడా వైసీపీ నేతలు రెచ్చగట్టే మాటలు మాట్లాడుతున్నారని.. దాన్ని బట్టే వైసీపీ ఓడిపోతుందని తెలుస్తోందని తెలిపారు. కేంద్రంలో మోదీ నేతృత్వంలోని బీజేపీ అధికారంలోకి రాకపోతే టీడీపీ అధినేత చంద్రబాబు ఇండియా కూటమితో జత కట్టాలని కోరుకుంటున్నా అని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# ఫోన్ ట్యాపింగ్‌పై సిబిఐ విచారణ

**హైదరాబాద్,నేటిధాత్రి:**
ఫోన్ ట్యాపింగ్ కేసులో తెలంగాణ ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఇందిరా పార్క్ వద్ద బీజేపీ నేతలు ధర్నా చేపట్టారు. ఈ వ్యవహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం నీరుగార్చుతోందని ఆరోపించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, లక్ష్మణ్, బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ కేసును కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని, వెంటనే సీబీఐకు అప్పగించాలని బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. అసలైన నిందితులను పట్టుకునే ప్రయత్నం చేయడం లేదని, దీనంతటికీ కీలక సూత్రధారి మాజీ సీఎం కేసీఆరే అని విచారణలో తేలిందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని బీజేపీ నేతలు తీవ్ర స్థాయిలో విమర్శించారు. కాగా ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో అనేక సంచలనాత్మక విషయాలు బయటపడుతున్నాయని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. అయినా కేసు వ్యవహారం పట్టనట్లు రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవహరిస్తోందన్నారు. తప్పు చేస్తే జైలుకు పంపిస్తామని చెప్పిన సీఎం రేవంత్... ఇన్ని సంచలనాత్మక విషయాలు బయటకు వస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం స్కామ్, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నాపత్రాల లీక్‌పై చర్యలు ఏవన్నారు. పోలీసు అధికారులు, కేసీఆర్ ప్రమేయంతో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని నిందితుడు వాంగ్మూలంలో చెప్పారన్నారు. మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో మాఫియా నడిపించారని మండిపడ్డారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాల ఫోన్లు, చివరికి జడ్జిల ఫోన్లూ ట్యాప్ చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ బాధితుడిగా ఉన్న రేవంత్ ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలన్నారు. అధిష్ఠానం ఒత్తిడికి లొంగిపోయారా? అంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అక్రమ సంపాదనను తరలించి పోలీస్ వ్యవస్థను కేసీఆర్ దుర్వినియోగం చేశారన్నారు. కేసీఆర్, హరీశ్ రావు డైరెక్షన్‌లోనే ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు పోలీస్ అధికారులు చెప్పారన్నారు. ఇంత స్పష్టంగా తెలుస్తున్నా ముఖ్యమంత్రి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఎంపీ లక్ష్మణ్ ప్రశ్నించారు. ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం అవుతుందని ఎంపీ లక్ష్మణ్ జోస్యం చెప్పారు. ఎమ్మెల్యేల కొనుగోలు ఫేక్ సినిమా డ్రామా అని తానే ముందే చెప్పానన్నారు. 'లిక్కర్ కేసులో కవితను గట్టెక్కించేందుకు ఎమ్మెల్యేల కేసు బయటకు తీసుకొచ్చారు. దారుణమైన స్థితికి కేసీఆర్ దిగజారిపోయారు. రేవంత్‌పై ఢిల్లీ పెద్దల ఒత్తిడి ఉంది. లేదంటే వెంటనే ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులు, పాత్ర దారులపై చర్యలు తీసుకోవాలి.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999